17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 13 ఫిబ్రవరి 2024 | పేజీలు 15

స్పందన పిటీషన్లకు చట్ట పరిధిలో

# త్వరితగతిన పరిష్కారం చూపండి



జిల్లా పోలీసు కార్యాలయం స్పందనకు 140 పిటీషన్లు : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సోమవారం నిర్వహించిన " స్పందన " కార్యక్రమానికి మరియు గ్రామ సచివాలయాల ద్వారా( జూమ్ ద్వారా) కలిపి మొత్తం 140 పిటీషన్లు స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి స్పందన పిటీషన్లకు పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా పోలీసు స్పందన విభాగం 9392926803 కు తెలియ జేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశ డీఎస్పీ ఎం.ఆంథోనప్ప, ఎస్బీ సి.ఐ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

- బొలెరో, సిమెంటు లారీ ఢీ
- ముగ్గురు మృతి, మరొకరి పరిస్థితి విషమం
- గాయపడిన 18 మంది ఆసుపత్రిలో..

# పెళ్ళింట పెను విషాదం





02

**అగళి మేజర్ న్యూస్:**

పెళ్లి సందడి ముగిసింది.అంతలోనే జరిగిన రోడ్డు ప్రమాదం ఆ ఇంట పెను విషాదం నింపింది. పెళ్లి కుమార్తె ఇంట్లో వివాహ తంతు ముగిసింది. భోజనం చేసిన అనంతరం వరుడి ఇంటికి వెళు తుండగా సుమారు 26 మంది బంధువులతో కలిసి బొలెరో వాహనంలో ఆదివారం రాత్రి బయలుదేరారు. పెళ్లి కుమారుడి గ్రామానికి ప్రయాణం చేస్తున్న సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. శ్రీ సత్య సాయి జిల్లా అగళి మండలం ఇరిగేపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారిలో ఆదివారం రాత్రి జరిగిన




- రాప్తాడు పరిధిలో విచ్చలవిడిగా అనధికారిక వెంచర్లు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- గంగలకుంట రెవెన్యూ 68/2 లో ఉన్నతంగా ముడుపులు

# అనుమతులు లేవు!!

"అనంతపురం జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న రాప్తాడు మండలం దినదినాభివృద్ధి చెందుతోంది. నగరం విస్తరిస్తుండడంతో రాప్తాడు పరిసర ప్రాంతాల్లో భూమి ధరలకు ఏనాడో రెక్కలు వచ్చాయి. దీంతో రాప్తాడు సమీప ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ విరాజిల్లు తోంది. మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కొందరు అనతికాలంలోనే కోట్లకు పడగలెత్తారన్న దురుద్దేశంతో అక్రమ మార్గాలు తొక్కుతున్నారు.

n రాప్తాడు, మేజర్ న్యూస్ -

అందులో మచ్చుకు ఒకటిగా గంగలకుంట రెవెన్యూ పొలంలోనీ సర్వేనెంబర్ 68/2 లో, 8 ఎకరాల విస్తీర్ణంలో గల భూమిని (44 జాతీయ రహదారి పక్కన, వెంచర్ వేశారు.




అనుమతులు లేకుండా వెలిసిన వెంచర్

04 పేజీలో

02

భార్యకు

# భర్త తోడు

పట్టించుకోని వైద్య సిబ్బంది

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఘటన



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఈ చిత్రంలో కనిపి స్తున్న దంపతుల పేర్లు లక్ష్మీ దేవి, వెంకటాచలమ య్యలు. వీరిది తాడపత్రి నియోజక వర్గంలోని ఎల్లనూరు మండలం కొండాపు రం గ్రామం. భార్య లక్ష్మీదేవి నడవలేని పరిస్థితిలో

జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

అర్జీలకు త్వరితగతిన

# పరిష్కారం చూపించాలి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ అర్జీలను స్వీకరించారు.ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, నీలమయ్య, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, టూరిజం రీజనల్ డైరెక్టర్ వెంకటరమణమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 289 అర్జీలను జాయిం ట్ కలెక్టర్ స్వీకరించడం జరిగింది.ఈ సంద ర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపిం చాలని అధికారులను ఆదేశించారు. గడువులోపు అర్జీలను నిత్యం మానిటర్ చేస్తూ పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

బంజారాల ఆధ్యాత్మిక క్షేత్రం సేవాఘడ్

నేటి నుండి సేవాలాల్

# 285వ జయంత్యోత్సవాలు



**గుత్తి, మేజర్ న్యూస్ :**

జాతి పురోగతి సాదించాలంటే సంప్రదాయ పద్దతులను ఆధునిక జీవన విధానాన్ని కలగలపి జీవించాలని బంజారాలకు మార్గోపదేశం చేసిన మహనీయుడు సంత్ సెవాలాల్ మహరాజ్ అయన 277వ సంవత్సరాల క్రిందట జన్మించి ఎన్నో మహిమలను చూపారని కథనం. సుగాలీ జాతి జాగృతి కోసం ఆరాటపడిన మహోన్నత వ్యక్తిగా గుర్తింపు పొంది బంజారాలచే పూజలు అందుకుంటున్న సంత్ సెవాలాల్ జన్మస్థానం గుత్తి మండల కేంద్రానికి 12 కిలోమీటర్ల దూరంలో చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సేవాఘడ్ సెవాలాల్ మహరాజ్

03

## 'పల్లెకు పోదాం' కార్యక్రమంను చేపట్టి బిజేపి నాయకులు



**యాడికి, మేజర్ న్యూస్** : కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తీసుకువెళ్లాలని రాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి, అనంతపురం జిల్లా సంధి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని మండల పరిధిలోని లచ్చంపల్లి, చందన, ఉప్పలపాడు, యాడికి గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందుకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర లీగల్ కన్వీనర్ ప్రతాపరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు రైతులకు సంవత్సరానికి రూ.6000లు, ఉచిత రేషన్ బియ్యం, సబ్సిడీ ఎరువులు వంటి పథకాలను ప్రజలకు తెలియజేశారు. నరేంద్ర మోడీ చేస్తున్న సేవలో చిరస్మరణీయం అంటూ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చింతా చౌడయ్య, పొట్టి గంగాధర్, రఘువీరాచారి, నల్లప్ప, పండు లక్ష్మీదేవి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ

**యాడికి, మేజర్ న్యూస్** : యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు వద్ద ఉన్న



వృద్ధాశ్రమంలోని వృద్ధులకు శనివారం బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. సూర్యనారాయణ తల్లి కుల్లాయమ్మ 20వ వర్ధంతి సందర్భంగా ఈ ఆశ్రమంలోని వృద్ధులకు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పాడు. ఆమె ఆత్మ శాంతి చేకూరాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నరసింహులు ఉపేంద్ర లాల్ బాషా పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

### అఖిల భారత రైతు కూలీ సంఘం



**కనేకల్లు, మేజర్ న్యూస్** : కనేకల్ మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ డిమాండ్లతో కూడిన అర్జీని తహశీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ఈ ఏడాది రైతులు అన్ని విధాలా నష్టపోయారని వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులందరికీ ఇన్పుట్ సబ్సిడీ వెంటనే అందించాలన్నారు. అన్ని రకాల రైతు రుణాలను రద్దు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించి రోజుకు 600 రూపాయలు కూలీపడేటట్లు చూడాలన్నారు. కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు రుణ సౌకర్యం కల్పించాలన్నారు. వ్యవసాయ పంపు చెట్లకు మీటర్ల బిగించాలనే ప్రతిపాదనను ప్రభుత్వాలు వెంటనే రద్దు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యుడు మల్లయ్య, మండల నాయకులు కలందర్ లింగన్న, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు చిక్కన్న, పీఓడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు శకుంతలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కనేకల్లులో నేడు వైయస్సార్ ఆసరా ఉత్సవాలు

### - వైసిపి కన్వీనర్ ఆలూరు చిక్కన్న



**కనేకల్లు, మేజర్ న్యూస్** : కనేకల్ మండల కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నేడు మంగళవారం వైయస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించబడునని ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఐఐసీ చైర్మన్ మరియు వైసీపీ రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి విచ్చేయున్నట్లు తెలిపారు. వైయస్సార్ ఆసరా ఉత్సవాల్లో ప్రజలందరూ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాల ఉత్సవాలను ప్రజలందరూ తిలకించాలన్నారు. ప్రజా ప్రతినిధులు. జడ్పిటిసి ఎంపిటీసీలు. సర్పంచులు సచివాలయ కన్వీనర్లు. గృహ సారధులు వార్డు మెంబర్లు. ప్రజలు ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## వైఎస్ఆర్సిపి నుండి టిడిపిలోకి 35 కుటుంబాలు చేరిక



**డి హిరేహాల్, మేజర్ న్యూస్** : మండల పరిధిలో కాదులూరు పంచాయతీ కొత్త హడగలి గ్రామంలో సోమవారం మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, కాదులూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ పార్టీ నుంచి 35 కుటుంబాలు టిడిపిలోకి చేరడం జరిగింది. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు వైయస్సార్ పార్టీ వారి 35 కుటుంబాల నాయకులకు టిడిపి పార్టీ కండువా వేసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొండి మల్లికార్జున రెడ్డి, కాదలూరు మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్ళింట పెను విషాదం

మొదటి పేజీ తరువాయి

రోడ్డు ప్రమాదంలో బొలెరో వాహనం సిమెంట్ లారీ ఢీ కొట్టడంతో 1) అమ్మాజమ్మ ( 35), 2) కాంత రాజు (43), 3) గోవిందప్ప (67)లు దుర్మరణం పాలయ్యారు. మరో 18 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను హిందూపురం బెంగళూరు, తుమకూరు, ఆసుపత్రులకు తరలించారు. పోలీసులు, స్థానికులు కథనం మేరకు రోళ్ళ మండలం దాసప్పన పాల్యం గ్రామానికి చెందిన కరియన్న కుమారుడు మంజునాథ్‌కు కర్ణాటక రాష్ట్రం శిరా తాలూకా ఉచ్చగిరనహళ్లి గ్రామానికి చెందిన తేజస్వినికి ఆదివారం మరడి గుడ్డ గ్రామంలో వివాహం జరిగింది. మరడి గుడ్డలో వివాహ వేడుకలు ముగిశాక ఆదివారం పెళ్లికూతురు ఇంట్లో ఉచ్చగిర నహళ్లి గ్రామంలో రిసెప్షన్లో భోజనం చేశాక రాత్రి 10:30 గంటలకు బొలెరో వాహనంలో 26 మంది బంధుమిత్రులతో వరుడు స్వగ్రామానికి దాసప్పనపాళ్యంకు బయలుదేరారు. ఇంతలో అగలి మండలం ఇరిగేపల్లి గ్రామ సమీపాన హిందూపురం నుంచి శిరావైపు వెళుతున్న సిమెంటు లోడుతో ఉన్న లారీ బొలెరోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బొలెరో వాహనానికి చెందిన ముందు చక్రం ఊడిపోయి సమీప పొలంలోకి వెళ్ళింది. బొలెరో యజమాని భార్య అమ్మాజమ్మ తల పగిలిపోయి మెదడు చెల్లాచెదురుగా రోడ్డుపై పడి ఉంది. లారీ కి చెందిన రెండు చక్రాలు ఊడి విరిగిపోయి లారీ నిలిచింది. బొలెరో వాహనం నుజ్జునుజ్జు అయింది. అమ్మ జమ్మ తో పాటు మరో ఇద్దరు కాంతరాజు,గోవిందప్పలు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే తుది శ్వాస వదిలారు. స్థానికులు సంఘటన స్థలానికి వచ్చి చూసేసరికి అప్పటికే ముగ్గురు రక్తపు మడుగులో ఉండి విగత జీవులై పడి ఉన్నారు. సమాచారం అందడంతో అగలి ఏఎస్ఐ బషీర్, సీఐ మనోహర్ సంఘటన స్థలానికి చేరుకొని స్థానిక ప్రజలతో కలిసి108 అంబులెన్స్‌లో క్షతగాత్రులను మడకశిర ఆసుపత్రికి తరలించారు. బొలెరో వాహనం డ్రైవర్ నరసింహమూర్తి కుడి చేతికి స్వల్ప గాయాలతో బయటపడి హిందూపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. లారీ డ్రైవర్ పరారయ్యాడు. క్షతగాత్రులలో బెంగుళూరు స్పర్శ ఆసుపత్రి లో చికిత్స పొందు తున్న ఈరకేతప్ప ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని గ్రామస్తులు తెలిపారు అదేవిధంగా కిద్వాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగన్న పరిస్థితి కూడా విషమంగా ఉందని బంధు వులు తెలిపారు. ఈ క్రమంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో 9 మంది హిందూ పురం ప్రైవేట్ ఆసుపత్రిలో ఇద్దరు, బెంగుళూరు ఆసుపత్రిలో ముగ్గురు, తుముకూరు ఆసుపత్రిలో నలుగురు, గ్రామంలో ఇంటి వద్ద 5 మంది ఉన్నట్లు తెలిసింది గ్రామంలో చిన్నారులు చెంచు, హేమంత్,అనిల్ ఇంటి వద్ద క్షేమంగా ఉన్నారు. క్షత గాత్రులలో రాకేష్,జగదీష్ కమలమ్మ, తిమ్మక్క,నాగమ్మ, నాగప్ప, కరియన్న, మంజునాథ్, రాధ నరసింహమూర్తి,గౌరమ్మ,సిద్ద గంగమ్మ, కావ్య, కాంతరాజు, సన్న తిమ్మక్క తదితరులు వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు ఎస్పీ మాధవరెడ్డి, పెనుగొండ డిఎస్పి బాజీ జాన్ సైదా సోమవారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బొలెరో యజమాని శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ముగ్గురు మృతి దురదృష్టకరమైన సంఘటన ఎస్పీ :మాధవరెడ్డి

శ్రీ సత్య సాయి జిల్లా అగళి మండలం ఇరిగేపల్లి గ్రామ సమీపాన జాతీయ రహదారిలో అర్ధరాత్రి ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందడం దురదృష్టకరమని ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న జిల్లా ఎస్పీ మాధవరెడ్డి సంఘటన స్థలాన్ని చేరుకొని ప్రమాదానికి గల కారణాలను డీఎస్పీ బాజీ జాన్ సైదా ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ ఎదురెదురుగా వస్తు బొలెరో వాహనం కుడి వైపు రావడం వల్ల లారీని ఢీకొట్టడం,రెండు కూడా సెంటర్ లైన్ లోనే వెళ్లి ఫోకస్ లైట్ ను సరిగా అర్థం చేసుకోక పోవడం వల్ల బొలెరో వాహనం యొక్క ఎడమవైపు చక్రం విరిగిపోయి అది కొంచెం కుడి వైపుకు లాగడం జరిగిందని,లారీ యొక్క ఎడమ చక్రం ఊడిపోవడం వల్ల కుడి సైడ్ కు రావడం తో ఈ ప్రమాదం జరిగిందని అంచనాకు వచ్చారు. వాహన చోదకులు ఈ స్థలంలో కొద్దిగా స్పీడు తగ్గించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.నేషనల్ హైవే అథారిటీ వాళ్లతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాధవరెడ్డి, డీఎస్పీ బాజీ జాన్ సైదా, సీఐ మనోహర్, ఎస్సై అన్నెం ముని ప్రతాప్ ఏఎస్ఐ బషీర్,జమేధర్ సూర్య ప్రకాష్ తదితరులు వారి వెంట ఉన్నారు.

## స్పీడ్ స్కేటింగ్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



**యాడికి, మేజర్ న్యూస్** : 750 కిలోమీటర్లు నాన్ స్టాప్ స్పీడ్ స్కేటింగ్ వరల్డ్ రికార్డు సాధించుటకు బయలుదేరిన రమణ మహర్షి ఆశ్రమం విద్యార్థులకు సోమవారం యాడికిలో టిడిపి పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు తిరుపురం నీలకంఠ, తెలుగు యువత ఉపాధ్యక్షుడు నారాయణస్వామి, విశాలాంధ్ర సంస్థ గుండా నారాయణస్వామి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. 750 కిలోమీటర్లు రికార్డు సాధించుటకు బయలుదేరిన విద్యార్థులకు వారికి అవసరమైన ధ్రువ పదార్థాలు, ఆహార పదార్థాలు వారికి అందజేసి తెలుగువాడి సత్తా చూపాలని వారికి ఎంకరేజ్ చేశారు.

## భోగభాగ్యాలు కలిగించిన భోగేశ్వరుడు



**అనంతపురం మేజర్ న్యూస్** : మాఘమాసం మొదటి సోమవారం కావడంతో పామిడి గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి భోగేశ్వర స్వామి దేవాలయంలో నాలుగు గంటల నుండి స్వామివారికి అర్చనలు, అభిషేకాలు పలు రకాల పూలతో అలంకరించారు. స్వామివారిని అలంకరించేందుకు ఆలయ పూజారులు రాము చంద్ర స్వామి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అలంకరించారు. అనంతరం ప్రధాన అర్చకులు రాము స్వామి మాట్లాడుతూ మాఘమాసం వచ్చిందంటే స్వామివారిని దర్శించుకునేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలివస్తు స్వామివారిని దర్శించుకుంటారు. ఎందుకంటే ప్రత్యేకంగా భోగేశ్వరుని దర్శించుకుంటే భోగభాగ్యాలు కలుగునని భక్తులు విశ్వాసం, నమ్మకమని ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు



**యాడికి, మేజర్ న్యూస్** : యాడికి మండల కేంద్రంలోని రజక వీధిలో సోమవారం కాలనీవాసులకు అంగన్వాడి కార్యకర్త వహీదా, వరలక్ష్మి కాలనీలో ఉన్న ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. బొబ్బలు వచ్చిన, దెబ్బలు తగిలి గాయం మానకపోయినా ఈ లక్షణాలు చూపిస్తాయని కాలనీవాసులకు తెలిపారు

## తొండపాడు టెంకాయల వేలం

**గుత్తి, మేజర్ న్యూస్** : మండలంలోని తొండపాడు గ్రామంలో వేలసిన



శ్రీ బొలికొండ రంగనాథ స్వామిదేవాలయ అవరణలో సోమవారం బహిరంగ టెంకాయిల వేలం నిర్వహించారు. దేవాదాయ శాఖ అధికారిని రాణి ఈఓ దేవదాసు అద్వర్యంలో ఈ నెల జరగబోయే బ్రహ్మోత్సోవాలకు ఏడాదికి సంబంధించిన వేలంలో బహిరంగ టెంకాయిల వేలంలో రగనాధుని బ్రహ్మోత్సోవాకు ప్రొద్దుటూరు కు చెందిన సరస్వతి రూ.4లక్షల20వేలకు టెంకాయిల వేలాన్ని దక్కించుకుంది. అదేవిధంగా ఏడాది కూడా సంబంధించి ప్రొద్దుటూరుకు చెందిన నవీన్ రూ.5లక్షల78వేలకు వేలాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు మాట్లాడుతూ దేవాదాయ శాఖ నిబంధనలు మేరకు టెంకాయిలు విక్రయించాలన్నారు. నిబంధనలు అతిక్రమించి టెంకాయిల అధిక ధరలకు విక్రయిసై వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అలయ సిబ్బంది రామకృష్ణ, బాలు, గ్రామ నాయకులు మద్దిలేటి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# భార్యకు భర్త తోడు

మొదటి పేజీ తరువాయి

సోమవారం మధ్యాహ్నం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చారు. ఆమె కు విపరీతమైన కాళ్ల నొప్పుల కారణంగా కనీసం నడవలేని పరిస్థితిలో ఉండగా ఆమె భర్త వెంకట చలమయ్య వైద్య సిబ్బందిని వేడుకున్నాడు. అత్యవసర వైద్య విభాగంలో ఆమెకు చికిత్స అందించమని ఓపి సేవలకు వెళ్లాలని పంపించారు. ఆమెను తీసుకెళ్లాల్సిన వైద్య సిబ్బంది ఎవ్వరు లేకపోవడంతో కనీసం పట్టించుకునే వారే లేకపోతే తప్పని పరిస్థితుల్లో ఆమె భర్త ఆమెను వీల్ చైర్ పై దొబ్బుకొని ఓపి కి తీసుకెళ్లాడు. ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రజలకు వైద్య సేవలను చేరువ చేస్తున్నామని చెబుతుండగా వైద్య సిబ్బంది నిర్లక్ష్యం ప్రజల ప్రాణాల మీదకు తెస్తోంది. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి సంఘటనలు ప్రతిరోజు ప్రతి పూట ప్రతిక్షణం దర్శనమిస్తూనే ఉన్నాయి. ఇప్పటికైనా వైద్య సిబ్బంది తమ నిర్లక్ష్యం వీడి ఆసుపత్రికి వచ్చే వారికి తోడ్పాటు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉప్పరపల్లి వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆటో

● గాయపడిన ఇద్దరు ● తమకు ప్రాణహాని ఉంది అని మీడియా సమావేశంలో వెల్లడి ● తమ భూమిని కబ్జా చేసేందుకు అందరూ కలిసి కుట్ర పని ప్రమాదంగా చిత్రీకరిస్తున్నారు. ● బాధితుల ఆవేదన



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని ఉప్పరపల్లి వద్ద ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొని ఇద్దరు వ్యక్తులకు గాయాలైన సంఘటన సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ సంఘటనలో నగర శివారులోని శిల్పా లేపాక్షి నగర్ కు చెందిన రాము నాయక్, రాప్తాడు కు చెందిన జై భీమ్ భారత్ పార్టీ ఇన్చార్జ్ నరేష్కు గాయాలయ్యాయి. గాయపడిన వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సందర్భంగా రాము నాయక్ మాట్లాడుతూ తాను 2021 వ సంవత్సరంలో 30 లక్షలతో నిడిగల్లు గ్రామంలో 3.84 ఎకరాల భూమిని దేవరకొండ నాగమ్మ తో కొనుగోలు చేసినట్లు తెలిపారు. తాను కొనుగోలు చేసిన భూమిని కబ్జా చేసేందుకు డిసిఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి తనతో బలవంతంగా భూమిని లాక్కునేందుకు ప్రయత్నించాడని ఆరోపించాడు. ఇందులో భాగంగా గత రెండు రోజుల నుంచి తాడిమర్రి కి చెందిన పోలీసులు ఎస్సై తనను స్టేషన్కు రావాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపాడు. ప్రమాదం జరగక ముందు కూడా వారు ఫోన్ చేసి భూమికి సంబంధించిన జిరాక్స్ కాపీలను అందించాలని దానికోసమే తాను నగరానికి వచ్చానని తెలిపాడు. తనను వెంబడించి ఆటోతో ఢీకొన్నారని అనుమానం వ్యక్తం చేశాడు. తన నుంచి భూమిని లాక్కునేందుకు ఆయన అనుచరుడైన వెంకటరాముడు తీవ్రంగా ఒత్తిడి తీసుకు వస్తున్నాడని తనకు వారి నుంచి ప్రాణహాని ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మండల సర్వసభ్య సమావేశం 15కు వాయిదా



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో ఎంపీపీ వెలిగొండ నరసింహులు అధ్యక్షతన నిన్నటి రోజు నిర్వహించిన సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. సోమవారం మండల సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అధికారుల ఆదేశాల మేరకు నిన్నటి రోజు సమావేశం ఏర్పాటు జరిగింది. అయితే సమావేశానికి అధిక సంఖ్యలో సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఎంపీటీసీ సభ్యులు అధ్యక్షులతో కలిసి 6మంది మాత్రమే హాజరు కావడంతో సమావేశ నిర్వహణకు పోరం సరిపోలేదు. గ్రామ సర్పంచులు సైతం ఒక్కరు కూడా సమావేశానికి హాజరు కాకపోవడం కొస మెరుపు. అవసరమైన ఫోరం లేకపోవడంతో ఎంపీడీవో అమృతరాజ్ సర్వసభ్య సమావేశాన్ని ఫిబ్రవరి 15 వ తేదీకి వాయిదా వేశారు. ఆరోజు జరిగే సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు హాజరై సమయపాలన పాటించాలని ఎంపీడీవో కోరారు.

## వింత వ్యాధి మహిళకు చేయూత అందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక వడ్డే కాలనీ కి చెందిన అరుణ అనే మహిళా వింత వ్యాధి (ఆమె తల నుండి పాదాల వరకు మచ్చలతో) తో 6నెలలుగా బాధపడుతుంది. ఎన్నో ఆసుపత్రులకు తిరిగి చికిత్స చేయించినా ఫలితం లేకుండా పోయింది. అప్పులు చేసి చికిత్స చేసిన ప్రయోజనం లేదని బాధిత మహిళా కుటుంబ సభ్యులు ఆవేదన చెందారు. బాధిత మహిళకు భర్త లేరు, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. కుటుంబ పోషణ కష్టంగా మారడం తో మిత్రుల ద్వారా విషయం తెలుసుకొని చలించిపోయిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ వారికి రూ.20వేలు ఆర్థికంగా చేయూతను అందించారు. మిత్రులు ప్రభంద్, ఏరువాక ఆగ్రో ట్రేడర్ సురేష్, హరి, సురేష్, అబ్దుల్ వాహబ్, లోకేష్, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకలకు హాజరుకావాలని ఎమ్మెల్సీకి ఆహ్వానం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** చారిత్రాత్మక బూదగవి సూర్యనారాయణ స్వామి



ఆలయంలో మాఘమాసాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 15, 16వ తేదీలలో నిర్వహించే రథసప్తమి వేడుకలకు హాజరుకావాలని సత్యనారాయణ సేవా సమితి అధ్యక్షులు చిరంజీవి శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డి, ఆయన తనయుడు వైకాపా యువజన విభాగం నాయకులు వై. భీమిరెడ్డి కి ఆహ్వానం పలికారు. సూర్యనారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చిరంజీవి కమిటీ సభ్యులు, గ్రామస్తులతో కలిసి వజ్రకరూరు మండలం కొనకొండ్ల లోని ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి స్వగృహానికి వెళ్లి ఆయనతో కలిశారు. బూదుగవిలో ఈ నెల 15, 16 తేదీలలో జరిగే రథసప్తమి వేడుకలకు రావాలని కోరారు. వేడుకలకు సంబంధించి ఆహ్వాన పత్రికలను ఆయనకు అందజేశారు. వైకాపా యువ నేత వై భీమిరెడ్డిని కలిసి రథసప్తమి వేడుకలకు తప్పకుండా హాజరుకావాలని చిరంజీవి ఆయనను కోరారు. రథసప్తమి వేడుకలకు తప్పకుండా హాజరవుతామని వారు సేవా సంఘం ప్రతినిధులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రి స్వామి, నారాయణస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి సేవాలాల్ 285వ జయంత్యోత్సవాలు

మొదటి పేజీ తరువాయి





బంజారాల ఇలవేల్పుగా వెలుగొందుతున్న అయన స్వగ్రామం ఎన్నో సంవత్సరాల తర్వాత అయా పరిశోధనల్లో కొన్ని శిధిలాల అధారంగా సెవాలాల్ జన్మస్థలం గుర్తించారు. దానికే సేవాఘడ్ అని నామకరణం చేశారు. అప్పటినుండి ప్రతి సంవత్సరం పిబ్రవరి 14, 15వ తేదీలలో సెవాలాల్ జయంత్సోవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.

**సేవాఘడ్ విశిష్టత :** గుత్తి మండల కేంద్రానికి 12కిలోమీటర్లు దూరంగా చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రంజిత్ నాయక్ తాండకు చెందిన గిరిజనులు ఉండేవారు. వారు రాజప్రసాధాని అవసరమైన పాలను అందజేసేవారట ఆ తాండకు పెద్ద దిక్కుగా బీమ్లానాయక్ ఉండేవారు అయన బర్మిణిబాయిని వివాహం చేసుకున్నారు. వివాహం జరిగి 12 ఏళ్లు గడిచిన వారి మకి సంతానం కలుగకపోవడంతో భీమ్లానాయక్ దిగులు చెందేవాడన్నారు. కొద్దిరోజుల తరువాత దేవతల ప్రసాదంగా 1739 పిబ్రవరి 15న ఆ దంపతులకు సెవాలాల్ బాయ్ జన్మించారు. సెవాలాల్ జన్మానంతరం అయన తండ్రి భీమ్లానాయక్ గ్రామంలోని రచ్చబండ పై పంచాయతీలు నిర్వహించి గిరిజనుల సమస్యలు పరిష్కరించేవారు. అ కట్టనే నేడు భీమ్లానాయక్ కట్టగాను అకట్ట ఎదురుగా ఉన్న బావిలో అక్కమ్మ గార్లు స్నానం చేయడంతో అ పవిత్ర బావిని కాళోకుండ్ గాను పిలుస్తున్నారు. ఈ కాళోకుండ్ బావి దగ్గర లో దండం మోరో మాత (మారేమ్మదేవత) గుడి ఉంది. కాలక్రమంలో పెరిగి పెద్దవాడైన సెవాలాల్ బాయ్ దేశ సంచారం చేసి వెళ్లిన ప్రతి చోట అనేక మహిమలు చూపి అకట్టుకునేవారు. అలయ సమీపంలో కళోకుండ్ బావిలో సెవాలాల్ మహరాజ్ పుణ్య స్థానం అదరించినట్లు బంజారాల విశ్వాసం. అక్కడ స్థానం చేసిన అనంతరం భీమ్లానాయక్ కట్టపై అశీసులైన సెవాలాల్ తన బోధనలు చేసినట్లు వారి నమ్మకం. వాటి ఆధారంగా సేవాఘడ్ లో కోటి రూపాయల వ్యయంతో సెవాలాల్ అలయాన్ని నిర్మించారు. 2000సంవత్సరాల మెదటిసారి సెవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ట్రస్టు సభ్యులు ఉత్సావాలను వైభవంగా నిర్వహిస్తున్నారు.

**మందిరం ఏర్పాటుకు రంజిత్ నాయక్ కృషి :** చరిత్ర ఆధారాలతో సేవాఘడ్ లోని సెవాలాల్ అలయ నిర్మాణానికి బంజార నాయకుడు రంజిత్ నాయక్ విశేష కృషి చేశారు. ఇక్కడ గుడి నిర్మాణానికి బంజారాలను ఏకం చేసి విరాళాలు సెకరించి అలయ నిర్మాణానికి కృషి చేసారు. అయన కృషి తోనే నేడు సెవాలాల్ మహరాజ్ జయంత్సోవాలు ఏటా వైభవంగా నిర్వహిస్తున్నారు. శ్రీ సంత్ సెవాలాల్ ట్రస్టు ఆధ్యుక్షుడిగా అయన అలయ అభివృద్ధి చేసి కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందారు అనంతరం అయన సతీమణి చంద్రకళబాయి ట్రస్టు నడిపించి అలయాబివృద్ధికి తోడ్పాటును ఇచ్చారన్నారు. అదేవిధంగా రూ.కోటి ఇరవై లక్షల వ్యయంతో మాత బగధాంబ అలయ నిర్మాణం చేపట్టారు. వీటితో పాటు జూనియర్ కళాశాల తదితర అభివృద్ధి పనులు చేశారు.

**నేటి నుండి సెవాలాల్ జయంత్సోవాలు :** మండలంలోని చెర్లోపల్లి గ్రామ సమీపంలో సేవాఘడ్ నందు ఈ నేల 13 14 15 న మూడు రోజులు పాటు శ్రీ సంత్ సెవాలాల్ మహ రాజ్ 285జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగునున్నాయి. సెవాలాల్ ఉత్సవాలకు ఆంధ్ర కర్ణాటక మహరాష్ట్ర తెలంగాణ తో మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ అయా ప్రాంతాల్లో నుండి బారీ సంఖ్యలో భక్తుల పాల్గొని స్వామి కృప పోందుతారు ఉత్సావాలకు విచ్చేసే భక్తులకు ట్రస్టు అధ్యక్షుడు జగన్నాథ్ రావు ఉపాద్యాక్షులు కేశవనాయక్ కోశాధికారి రవీంద్ర నాయక్, జనరల్ సెక్రటరీ టిటిడి బోర్డు మెంబర్ అశ్వర్థనాయక్ ఎర్పాట్లు పరివేక్షించారు.

## ఘనంగా మాజీ మంత్రి రఘువీరారెడ్డి జన్మదిన వేడుకలు



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చిన్నప్పయ్య ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీజాతీయ సిడబ్ల్యుసి నెంబర్ మాజీ మంత్రి,మాజీ పిసిసి అధ్యక్షులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం పట్టణంలోని గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జన్మదిన వేడుకలు సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు అనంతరం కేకను కట్ చేసికాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగానియోజకవర్గ ఇంచార్జ్ చిన్నప్పయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఒకప్పుడు కీలక నేతగా ఉంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేక సేవలుఅందించిన ఘనత రఘువీరారెడ్డికే చెల్లుతుందన్నారు. రఘువీరారెడ్డి ఆర్థికంగా రాజకీయంగా ఉన్నత పదవులు చేపట్టి ఆయువు ఆరోగ్యంతో నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు . ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చన్న జయన్న ఆరుణ్ భాష లోకనాథ్ రెడ్డి రామాంజనేయులు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సోమవారం గుంతకల్లు



పట్టణంలోని దొనిముక్కల రోడ్డు నందు గల టిడ్కో అపార్ట్మెంట్స్ ఎదురుగా ఎన్టీఆర్ ఎలిమెంటరీ స్కూల్ పక్కన శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ మరియు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంకు శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డి, చైర్మన్ ఎన్ భవాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్వీఆర్ మోహన్, ఎక్స్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవేంద్రప్ప, యువ నాయకులు సందీప్ రెడ్డి, రామస్వామి గుడి టెంపుల్ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ మల్లికార్జున శాస్త్రి, అలాగే విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు పి కృష్ణమాచారి, రామాచారి, కృష్ణ చారి, ఆనందాచారి, సిరిసప్ప ఆచారి, గుంతకల్లు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సంపత్ ఆచారి, ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ ఆచారి, కోశాధికారి మధుసూదనాచారి, సంఘ సభ్యులు ప్రదీప్ ఆచారి, శ్రీనివాస్ ఆచారి, పవన ఆచారి, కెవి రమణ చారి, ఫణిఆచారి, నవీన్ ఆచారి శంకర్, వినయ్, గిరి, రాజశేఖర్, మహిళా మణులు మరియు పురుషులు దాదాపుగా 200మంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ప్రజాస్వామ్య దేశంలో ప్రజల ఓట్లే కీలకం

### ఎన్నికలలో ప్రజలు పేపర్ బ్యాలెట్ వైపే మొగ్గు చూపుతున్నారు - సిపిఐ నాయకులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం గుంతకల్లు పట్టణంలోని ఏపీ గవర్నమెంట్ పెన్షనర్స్ ఆఫీస్ నందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల ఎంపికలో పేపర్ బ్యాలెట్ల, ఈవీఎంల ఓటర్ ఎటువైపు అనే అంశంపై చర్చ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ సభ అధ్యక్షత వహించగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దౌల్తాపురం ప్రభాకర్, 32వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వై సుధాకర్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి గంగరాజు, సిపిఎం పార్టీ బి శ్రీనివాసులు, దాసరి శ్రీనివాసులు, జై భీమ్ పార్టీ నుండి గంగాధర్, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి అడ్వకేట్



కోరి చంద్రశేఖర్, మహమ్మద్ గౌస్, తెలుగుదేశం పార్టీ నుండి నారా లోకేష్ ఫౌండేషన్ అధ్యక్షులు అశోక్, బిజెపి పార్టీ నుండి శ్రీదేవి, జనసేన పార్టీ నుండి పురుషోత్తం, పెన్షనర్స్ అసోసియేషన్ నుండి రిటైర్డ్ తహశీల్దార్ చలపతి, మునెప్ప, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు వీరభద్ర స్వామి మాట్లాడుతూ గతంలో గుజరాత్ ఎన్నికల్లో ఈవీఎంల ద్వారా జరిగాయి, అందులో పోలైన ఓట్ల కంటే కౌంటింగ్ ఓట్లు లక్షల్లో తేడా వచ్చింది. ఈవీఎంలు ద్వారా ఓటు వేస్తే ఆ ఈవిఎంలో ఎవరికి ఓటు పడిందో ఏమో తెలియక ఓటర్ సందిగ్ధంలో పడతాడు, అందుకే మన దేశంలో కూడా మెజార్టీ ప్రజలు పేపర్ బ్యాలెట్ పై మొగ్గుచూపుతున్నారని వారు తెలిపారు.

# అనంతలో '104 కృష్ణ' లీలలు !



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్:

**కృష్ణ.. కృష్ణ.. ఏమయ్యా ఈ పని. ఇది మీరు అనుకున్నట్లు సత్య'యుగం కాదయ్యో. కలియుగం. ఈ కథనంలోని ఓ అధికారి అనంతలో " 104 కృష్ణ" లీలలకు తెర తీశాడు. ఆయన ఉద్యోగం కాసింత పెద్దదే అయితే చేసేవన్నీ తప్పుడు పనులే. ఉన్నతాధికారులన్నా, ఉన్నతమైన పాలకులన్నా భయంలేదు..**

- తనిఖీల పేరుతో అమాయకపు యువతులను టార్గెట్
- తనవాంఛ తీర్చాలని వేధింపులు..
- డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి కాసులతో ఉద్యోగాలు
- కొన్నాళ్లకిందట ఓ అమ్మాయికి ఆ హాస్పిటల్లో అబార్షన్
- వక్ర ఆలోచనలే లక్ష్యంగా ఫీల్డ్ విజిట్‌కు ఆ మేడం కారు..
- ఆ ' వక్ర కార్యకలాపాలకు అడ్డాగా బీసీ హెచ్ ఎస్
- ఉన్నతాధికారులన్నా, ప్రజా ప్రతినిధులన్నా డోంట్ కేర్...
- ఇది వైద్య శాఖలో ఓ చీడ పురుగు వ్యవహారం..

ఎవరైనా ఇతనికి డోంట్ కేర్. వైద్య శాఖలో ఓ చీడ'పురుగులా తయారై తనిఖీల పేరుతో ( సొంత వాహనంలో కాదండోయ్ ) ఆ మేడమ్ కారు వాడుతూ అమాయకపు యువతులను టార్గెట్ చేస్తూ ఆ తనవాంఛ తీర్చాలని వేధింపులకు గురి చేస్తున్నాడని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇదే కాదండోయ్ ఈ కథలోని వక్ర కృష్ణ లీలలు చాలానే ఉన్నాయి. ఆయనకు నచ్చులే గానీ, సంతృప్తిపరిస్తే చాలు డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి సైతం వాహనాలు తోలుకునేలా ఉద్యోగాలు ఇచ్చేస్తాడటా? కళ్ళు మూసుకుని బరితెగించిన కామవాంఛతో ఎందరో చిరు ఉద్యోగులను కాలు జారేలా చేశాడని సమాచారం. కొన్నాళ్ల కిందట ఓ అమ్మాయికి ఆ,హాస్పిటల్ లో అబార్షన్ కూడా చేయించిన ఘనుడని పేరు ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి.

### మచ్చుకు కొన్ని ఘనకార్యాలు

సాక్షాత్ ఓ ఎంపీ సహకారంతో ఉద్యోగంలోకి చేరిన ఓ పేద యువతిని తనిఖీల పేరుతో వారానికి ఒకసారి తన కామ వాంఛ తీర్చాలని వేధిస్తున్నాడని తెలిసింది.





ఒక్కో ఉద్యోగానికి ఒక్కో రేటు నిర్ణయించి, ఈ అక్రమ కాసుల వ్యవహారాలన్నింటిని ఓ 104 డ్రైవర్‌కు అప్పజెప్పాడని తెలిసింది. అయితే ఆ భర్తీ చేసే ఉద్యోగాలకు సంబంధించిన అక్రమ సొమ్ము నేరుగా తన ఖాతాలోకి కాకుండా మూడో వ్యక్తి ఖాతాకు ( ఆ వ్యక్తి ఎవరు అన్నది మరో కథనంలో). జమ జయించి తర్వాత నేరుగా ఆయన నుండి ఈ సారు తీసుకుంటాడట.

### ఓ లక్ష తీసుకొని డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తికి డ్రైవర్ ఉద్యోగం

ఆ శాఖలోని రాయదుర్గంలో ఖాళీగా ఉన్న ఓ డ్రైవర్ ఉద్యోగానికి లక్ష తీసుకొని ఉద్యోగం ఇచ్చేశాడన్న బహిరంగ ఆరోపణలు దుమారం రేగాయి. ఆ ఉద్యోగం పొందిన వ్యక్తి ఒకటి కాదు రెండు కాదు ఏకంగా మూడుసార్లు రోడ్డు ప్రమాదాలు చేయడంతో మార్పు చేసినట్లుగా చర్యలు తీసుకున్నట్లుగా అక్కడి నుండి ఏ పని లేని తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ కు బదిలీ చేయించుకుని అక్కడి నుండి ఆ సార్ కు కావలసినప్పుడల్లా అవి ఇవి కాదు.. అన్ని సరఫరా చేస్తూ తృప్తిపరుస్తున్నాడని తెలిసింది. ఆ సార్ ను తృప్తి పరచడం ఏ స్థాయికి చేరిందంటే ఏకంగా ఆ సారే డ్రైవర్ కానీ ఈ డ్రైవర్ కు లైసెన్స్ కూడా ఇప్పించాడనీ తెలిసింది. తాజాగా చేతివాటం ధర్మవరంలో ఖాళీగా ఉన్న ఆ 104 ఉద్యోగానికి స్థానికంగా అన్ని అర్హతలు ఉన్నవారికి కాకుండా తాడిపత్రికి చెందిన ఓ వ్యక్తి నుండి బాగా డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇచ్చాడని తెలిసింది.

### వేధింపులు కారణంగా ఓ ఉద్యోగి విధులకు రిజైన్

ఆ సారు వేధింపుల కారణంగా ధర్మవరంకు చెందిన కాసిం అనే ఓ యువకుడు ఉద్యోగానికి రిజైన్ చేశాడని తెలిసింది. ఆయన కుటుంబం అనారోగ్య కారణంగా పలుమార్లు సొంత ఊరు ధర్మవరంకు బదిలీ చేయాలని కోరుకున్నప్పటికీ నిరాకరించి ఉద్యోగం నుండి వెళ్లిపోయేలా చేశాడనీ కార్యాలయంలో పెద్ద చర్చ సాగుతోంది. ఇదే కాదు ఈసారి దోచుకుని దాచుకోవడంలో కూడా కింగ్ మేకరే. ఉద్యోగుల పనితీరు సరిగా లేదని ఆయా ఉద్యోగులను హోల్ లో పెట్టి అతనికి రావాల్సిన మొత్తాలు ఇవ్వగానే ఆయా పోస్టులు ఫిలప్ చేస్తాడని తెలిసింది.

ఈ మొత్తం కార్యకలాపాలు వక్ర పనులకు బీసీహెచ్ఎస్ కార్యాలయాన్ని తెగ వాడేసుకుంటున్నాడట ఈ సారు. ఇప్పటికైనా ఉన్నతంగా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు ఇలాంటి వారిపై దృష్టి పెట్టాలని మేజర్ న్యూస్ కోరుకుంటోంది. మరింత సమాచారంతో పాఠకులకు మరో కథనంలో మీ ముందుకు మీ మేజర్ న్యూస్.

## పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

### రాయదుర్గం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



రాయదుర్గం, మేజర్ న్యూస్ : సోమవారం రాయదుర్గం మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం కోసం గోడౌన్ ను, ఉర్దూ స్కూల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 190, 191, 192 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. అంతకుముందు మండలంలోని వేపరాళ్ల గ్రామం వద్ద ఇసుక రీచ్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు -2024 సన్నద్ధతలో భాగంగా రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేందాన్ని పరిశీలించామన్నారు. ఒకే స్థానంలో 4, 5 మల్టిపుల్ పోలింగ్ కేంద్రాలు ఉంటే ఆయా పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలన్నారు. పోలింగ్ రోజు ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, వికలాంగుల కోసం ర్యాంప్, అన్ని కేంద్రాల్లో వెలుతురు కోసం లైటింగ్, ఫ్యాన్లు, ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్లు, అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ సమయం అయిపోయిన తర్వాత కూడా క్యూ లైన్లు ఉండే అవకాశం ఉందని, దీంతో చీకటి పడినా లైటింగ్ ఉందా లేదా అనేది ముందుగానే చూసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. ఎన్నికల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నామని, సంబంధిత ఆర్ఓలను కూడా పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించామని తెలిపారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణ చేశామని, అనంతరం కంటినేషన్ అప్డేషన్ కింద వస్తున్న దరఖాస్తులను, క్లైమ్లను పరిశీలించి పరిష్కరిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాలను రిటర్నింగ్ అధికారులు, ఏఆర్వోలు తనిఖీ చేసి అన్ని వసతులు ఉన్నాయా లేదా అనేది పరిశీలన చేసి ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 8 నియోజకవర్గాలకు రిసెప్షన్ కేంద్రం అనంతపురంలోని జేఎన్టీయూలో ఏర్పాటు చేయడం జరిగిందని, పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రం కూడా అక్కడే ఏర్పాటు చేశామన్నారు. రాయదుర్గంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, పోలింగ్ కేంద్రాల ఏర్పాటును తనిఖీ చేశామన్నారు. జిల్లాలో 2,213 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, కొత్తగా 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పుడు కంటిన్యూషన్ అప్డేషన్ కింద ఏదైనా పోలింగ్ స్టేషన్లో 1,500 మంది ఓటర్లు దాటితే అదనంగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరుగుతుందన్నారు. మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద ఈవీఎం రాండమైజేషన్, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**వేపరాళ్ల గ్రామం వద్ద ఇసుక రీచ్ తనిఖీ :** వేపరాళ్ల గ్రామం వద్ద ఇసుక రీచ్ తనిఖీ చేశామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎంజిటి నామ్స్ ప్రకారం అన్ని జిల్లాల్లో కలెక్టర్లను రీచ్ లను తనిఖీ చేసి రిపోర్ట్ అందించాలని చెప్పడం జరిగిందన్నారు. జిల్లాలో ఇసుక రీచ్ లు పనిచేయడం లేదని, 8 కొత్త రీచ్ లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, రీచ్ లు మంజూరయితే ఇసుక కొరత ఉండదన్నారు. ప్రస్తుతం ఇళ్ల నిర్మాణం, ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలు, ఇతర రహదారుల పనులు, గడపగడపకు మన ప్రభుత్వం, మండలానికి 60లక్షల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులకు ఇసుక అవసరమని, రేపు జరగబోయే ఈసి సమావేశంలో ప్రతిపాదనలు పంపించిన రీచ్ లకు అనుమతి వస్తే ఇసుక కొరతను అధిగమించవచ్చన్నారు. ఇసుకకు అదనంగా డబ్బులు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాణిసుస్మిత, డిఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ చిట్టిబాబు, వివిధ శాఖల అధికారులు, బిఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేవు!!

మొదటి పేజీ తరువాయి :

సహజంగా వెంచర్ వేయాలంటే ముందుగా రెవెన్యూ రికార్డుల్లో కన్వర్షన్ చేయించాలి. ఆ తర్వాత కూడా అహుడ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఇలా కన్వర్షన్ అహుడ అనుమతులు లేకుండానే వెంచర్లు వెలిశాయి. తమకున్న పలుకుబడితో ఏమైనా చేసేయొచ్చు అనుకున్న కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నియమ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఏదో విధంగా వెంచర్లను ఏర్పాటు చేసి రూ,లక్షలాది రూపాయలకు ప్లాట్లను అది కూడా అమాయకులకు అండగట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయాన్ని నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా.. అనుమతులు లేని వెంచర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయితే ప్రకటనలకు మాత్రమే పరిమితం కాకుండా సమగ్ర విచారణ చేసి అనుమతులు లేకుండా వెలసిన వెంచర్లపై వాటిని వేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలా కాకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తే ఇలాంటివి పరిపాటిగా మారే ప్రమాదం లేకపోలేదనీ పలువురు హెచ్చరిస్తున్నారు.

## మెగాస్టార్ పద్మ విభూషణ్ చిరంజీవిని కలిసిన భవాని రవికుమార్



**అనంతపురం రూరల్ మెజర్ న్యూస్ :** భారత్ ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక పద్మ విభూషణ్ అవార్డు అందుకున్న మెగాస్టార్ చిరంజీవిని సోమవారం హైదరాబాద్ చిరంజీవి బ్లడ్ బ్యాంకులో నిర్వహించిన మెగా అభిమానుల అభినందన సభలో చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవికి పుష్పగుచ్ఛం అందజేసి భవాని రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. భవాని రవికుమార్ మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో చేస్తున్న సేవ కార్యక్రమాలను అభినందిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా ఆపదలో ఉన్న ప్రజలకు చేరువ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మెగా అభిమానులు జనసైనికులు పాల్గొన్నారు.



## అయోధ్య రాముని రథయాత్రకు ఘన స్వాగతం

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడలో పుర వీధులులో సోమవారం అయోధ్య రామన్న రథ యాత్ర తిలకించి జై శ్రీరామ్ నినాదాలతో పూలమాలలు, కాయ కర్పూరాలు సమర్పిం చిన అయోధ్య రామని నగర కీర్తనలి ఆల పించారు. నల్లమాడ భజన మండలి సభ్యులు మాట్లాడు తూ అయోధ్య రాముని కళ్యా ణోత్సవం సేవా భారతి క ఆధ్వర్యంలో ఈ నెల 21న కదిరి పట్టణం లోని బాలుర పాఠశా ల క్రీడా మైదానంలో నిర్వహించడం జరుగు తోందని తెలిపారు. ముఖ్య అతిథులుగా శ్రీ చాగంటి కోటేశ్వ రరావు, భరత్ కుమా ర్ , శ్రీ విజయాదిత్య , శ్రీ రత్నాకర్, సత్యసాయి ట్రస్ట్ అధ్యక్షులు , కదిరి చుట్టుపక్కల 11 మండలములోని గ్రామాలలోని దేవాల యాలు ఆధ్యాత్మిక భజన బృందాలు, ప్రతిరోజు శ్రీరామ జయ రామ జయజయ రామ విజయ మంత్రా న్ని 11 రోజులు ఫిబ్రవ రి 10 నుండి 20 వరకు భజనలలో రోజుకు 108 సార్లు చెప్పాలి కనీసం రోజుకు 11 సార్లు 11 రోజులు దంపతులు పత్రంపై రాసి ఊరేగింపుగా కుటుంబ సమేతంగా గ్రామస్తులతో కలిసి అయోధ్య రాముని కల్యాణోత్సవంలో భక్తులు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని కోరారు. రథయాత్రలో ఎల్ఐసి వెంకటరమణ , కండ క్టర్ మనోహర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, గోపేపల్లి మహేష్ , హనుమంతు రెడ్డి, రామాంజనే యులు, రాగానిపల్లి ముసలప్ప, గంగ రత్నమ్మ, సాయికు మార్, వెంకటప్ప, యు ఉత్తప్ప, వెంకటేష్, గంగులమ్మ, ప్రభావత మ్మ, రమణమ్మ, నారాయణ, కళావతి, యు. రమణమ్మ ,అశ్వతమ్మ ,లక్ష్మి నరసమ్మ, కె ఈశ్వరయ్య, రామ య్య,గ్రామ పెద్దలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కండేయ ఆలయ వార్షికోత్సవ పూజల్లో పాల్గొన్న కందికుంట

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రములోని శ్రీ మార్కండేయ ఆల య వార్షోత్సవం సంద ర్భంగా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కదిరి టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు సాంప్రదాయ పద్ధతిలో



ఘనస్వాగతం పలికారు. పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అంద జేసి, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. వారి వెంట బంగారు కృష్ణమూర్తి, కన్వీ నర్ రాజశేఖర్, మాజీ ఎంపీపీ మాబు సాబ్, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ అంజి నప్ప, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ఆశ్వర్త నాయుడు, గుత్తా ప్రసాద్, లక్ష్మి నారా యణ, సూర్య నారాయణ రెడ్డి, వర్ది చెన్న కేశవులు, సురేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టకు రూ.50,116 విరాళం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉబిచెర్ల పంచాయతీ గొర్లవాం డ్లపల్లి గ్రామంలో నూతన రామాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆహ్వానం మేరకు జట్పిటిసి బసిరెడ్డి అనితా విశ్వనాథ్ రెడ్డి పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసా దాలు స్వీకరించారు.శ్రీ



సీతారామ విగ్రహ ప్రతిష్ట నిర్వహణ కు తమ వంతు విరాళంగా రూ. 50,116లు అందిం చారు. ఆలయ అబి వృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. దాతను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బికారి సాబ్, కృష్ణా రెడ్డి, నరసింహా రెడ్డి, రామిరెడ్డి, లక్ష్మీరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నగరంలో రౌడీ షీటర్ దారుణ హత్య

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని తారకరామ కొట్టాలలో సోమవారం ఉదయం నగరంలోని వినాయక నగర్ కు చెందిన రౌడీషీటర్ కుక్కల జాకీర్ (35) ను దారుణంగా హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి వన్ టౌన్ సిఐ రెడ్డప్ప తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వినాయక్ నగర్ కు చెందిన రౌడీషీటర్ కుక్కల జాకీర్ కేసులలో ముద్దాయిగా ఉన్నాడని తెలిపారు. తారకరామ కొట్టాల సమీపంలో తన స్నేహితులతో కలిసి మద్యం సేవిస్తుండగా వారి మధ్య గొడవ చోటుచేసుకుందని దీంతో అతని స్నేహితుడే అతనిపై రాయితో దాడి చేసి గాయపరిచాడు అన్నారు. దీంతో అతను ఒక్క సారిగా కుప్పకూలి మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని సంఘటన స్థలాన్ని వన్ టౌన్ సీఐ రెడ్డప్ప పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్త ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## వైసీపీలో బాధితులైన ప్రతి ఒక్క బీసీకి టిడిపి అండగా ఉంటుంది..

**- కనగానపల్లి జయహో బీసీ సభలో పరిటాల సునీత..**

**- వందలాది మందితో బైక్ ర్యాలీ..**

రామగిరి మేజర్ న్యూస్: . కనగానపల్లి మండల కేంద్రంలో జరిగిన జయహో బీసీ సభ.. పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఒక విజయోత్సవ ర్యాలీని తలపించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందూపురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు రంగయ్య, కనగానపల్లి మండల తెదేపా నాయకుల ఆధ్వర్యంలో కనగానపల్లి మండల కేంద్రంలో జయహో బీసీ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న బీసీలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముందుగా వందలాది మందితో కలిసి బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని మాజీ మంత్రి పరిటాల సునీత ప్రారంభించారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర ఈ ర్యాలీ సాగింది. అనంతరం జయహో బీసీ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా కార్యకర్తలైన భోగం లింగమయ్య, భోగం తిరుమలయ్య, భోగం పారేశమ్మ, భోగం అక్కమ్మ, భోగందేవి, ఈడిగ వెంకట్రాముడు తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి సునీత సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఎన్నికలకు ముందే కనగానపల్లిలో ఒక విజయోత్సవ ర్యాలీ నిర్వహించినట్టుగా ఉందన్నారు. గతంలో ఎప్పుడూ చూడని విధంగా ఇక్కడ కార్యకర్తల్లో ఉత్సాహం కనిపిస్తోందని సునీత వ్యాఖ్యానించారు. 2019 ఎన్నికల్లో బీసీలకు మాయమాటలు చెప్పి



అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారికి చేసిందేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో మాత్రం నామ మాత్రపు పదవులతో బీసీలను మోసం చేస్తూ కొంత మంది పెత్తనం సాగిస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా రాప్తాడు నియోజక వర్గంలో బీసీలపై అత్యధికంగా కేసులు పెట్టారని మరి ముఖ్యంగా కనగానపల్లి మండలంలో బీసీలపై దాడులు, కేసులు ఎక్కువగా జరిగాయని సునీత ఆరోపించారు. మా కుటుంబానికి పార్టీకి అండగా ఉన్న వారికి ప్రాణం ఉన్నంతవరకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అవినీతికి హద్దే లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. కనగానపల్లి మండలంలో సోలార్ పార్కు ద్వారా 2వేల మందికి ఉపాధి కల్పించామని గొప్పలు చెప్పుకుంటు న్నారని ఆ పార్క్ ఎక్కడుందో చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులు అనుమతి ఇస్తే గ్రామాలలో నీటి పథకాలు పునరుద్ధరిస్తాం

**- మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ**

పుట్టపర్తి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణం తో పాటు నియోజక వర్గంలోని నాలుగు మండలాల పరిధిలో తాగునీటి సమస్య అధికంగా నెలకొన్నదని, జిల్లా అధికారులు అనుమతి ఇస్తే తాగునీటి సమస్య పరిష్కరిస్తామని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ పేర్కొన్నారు. సోమవారం ఆయన సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ను కలిసి ధర్మవరం నియోజకవర్గంలో తాగునీటి సమస్యపై వినతి పత్రం అందజేశారు. అనంతరం సూర్యనారాయణ విలేకరులతో మాట్లాడు తూ ధర్మవరం నియోజకవర్గంలోని గ్రామాలలో చేతి పంపులు, మోటార్ పంపులు చాలావరకు రిపేర్ కి వచ్చాయని, 92 చేతిపంపుల తోపాటు 114 మోటార్ పంపులు చెడిపోవడంతో ప్రజలకు నీరు అందడం లేదన్నారు. ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురవడం వల్ల గ్రామాలలో నీటి ఎద్దడి నెలకొన్నదని, నియోజవర్గంలో కొన్ని గ్రామాలకు మాత్రమే సత్యసాయి నీరు అందుతుందని ఈ అంశంపై జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం బోర్లతోపాటు చేతి పంపులను పునరుద్ధరించాలని, అధికారులు వాటిని పునరుద్ధరించకపోతే తమకు అప్పగిస్తే తాము సొంత నిధులతో వాటిని పునరుద్ధరిస్తామన్నారు. ఐదు రోజులలో ప్రభుత్వం ద్వారా పనులు చేయిస్తామని జాయింట్ కలెక్టర్ చెప్పారన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారులు వేగంగా పెద్ద సంఖ్యలో నిర్మితమవుతున్నాయని వారి పత్రికలో రాసుకున్నారని, జాతీయ రహదారి నిర్మాణాలు మా బిజెపి ప్రభుత్వం చేపడుతోందని వైకాపా ప్రభుత్వం చేపట్టలేదన్నారు. కేంద్రం ఇచ్చే నిధులతో జాతీయ రహదారి నిర్మాణాలు జరుగుతుంటే వాటి ద్వారా వచ్చే రాయల్టీలను రాష్ట్ర ప్రభుత్వం లాగేసుకుంటుందని, కేంద్రం 10 వేల కోట్లను రహదారి పనులకు విడుదల చేస్తే అందులో 1500 కోట్లను రాయల్టీ రూపంలో ప్రభుత్వ పెద్దలు దోపిడీ చేస్తున్నారన్నారు. గత నాలుగు సంవత్సరాలు



జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ

గా ధర్మవరం పట్టణం తో పాటు అన్ని మండలాల్లో నీటిని సరఫరా చేసిన ట్యాంకర్లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదని, వారు ఆత్మహత్యలు చేసుకునే వరకు వస్తున్నారన్నారు.ధర్మవరంలో పోలీసు అధికారులు వైకాపా కండువా వేసుకుని పని చేస్తున్నారని, అధికార పార్టీ నాయకులు చేసిన తప్పిదాలను మా కార్యకర్తలు సోషల్ మీడియాలో పెడితే వారిని స్టేషన్ కు పిలిపించి పోలీస్ అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, ఒకటో పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం, రూరల్ సీఐ ఆరోహణ రావులు స్థానిక ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్నారు. పేదల భూములను ఈ పోలీసు అధికారులు దగ్గరుండి అధికార పార్టీ నాయకులకు రాసిస్తున్నారన్నారు. నియోజవర్గంలో మూడు హత్యలలో పాల్గొన్న ఓ ముద్దాయి ధర్మవరంకు డిఎస్పి ని తీసుకువచ్చారని, ఆ ముద్దాయి జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా గంజాయి,మద్యం, గుట్కాలు అమ్ముతుండగా, ఆ ముద్దాయికి పోలీసు అధికారులు అండగా ఉన్నారన్నారు. ఇందుకు సంబంధించి ఆధారాలతో వారిని కోర్టు ముందు ఉంచుతామన్నారు.

## రాజకీయ పార్టీలకు కనువిప్పు కలిగేలా అనంతలో ప్రజా చైతన్య సభ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీలకు అన్యాయం చేస్తున్న రాజకీయ పార్టీలకు కనువిప్పు కలిగేలా ఈనెల 29న అనంతపురం నగరంలో ప్రజా చైతన్య సభ నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ జడ్జ్ కిష్టప్ప,ప్రజా రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాములు తెలిపారు. సోమవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రజా చైతన్య సభ పోస్టర్లను వివిధ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా మాజీ జడ్జి కిష్టప్ప, ఎస్సీ జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసుగానపల్లి కుల్లాయప్ప, ఎమ్మార్పీఎస్ రెండు జిల్లాలు ఇన్చార్జి సామ్రాట్ మధు, వడ్డెర్ల సంఘం డాక్టర్ కుళ్లాయప్ప, వెంకటేష్, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసాపురం ఆంజనేయులు , ఆంధ్రప్రదేశ్ పూసల సంఘం హనుమంత, బేడ బుడగ జంగం మల్లి, అంజి ఐఏఎంఎం భాష, సాయి పవన, ఉపాధ్యాయ టీచర్ ఎర్రిస్వామి, 20 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలకు పైగా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలలో స్పందన లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రజకలను కష్టాలు, పేదరికం, రజకుల



పైన దాడులు ,రజకుల మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రజకులకు ఇచ్చిన దోబీకాణాలను చాలా చోట్ల కబ్జాలు చేసి ప్లాట్ లేసి అమ్ముకోవాలని చూస్తున్నారన్నారు. వడ్డెర్ల కులస్తులని ఎస్టీలకు చేర్చాలంటూ అనేక ఉద్యమాలు చేస్తున్న రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో పూసలు కులస్తులు బేడ బుడగ జంగం కులస్తులు జీవన ఉపాధి లేక నిత్యం వలస జీవితం గడుపుతున్నారు. విద్యాపరంగా ఆర్థికంగా ఎదగలేక దుర్భరమైన జీవితాలని గడుపుతున్నారు. సమస్యలన్నింటిపైన ప్రజా చైతన్య సభలో ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# 14న రాప్తాడు నియోజకవర్గానికి నారా భువనేశ్వరి రాక

**-ఏర్పాట్లను పర్యవేక్షించిన మాజీ మంత్రి పరిటాల సునీత**



**రామగిరి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గానికి ఈనెల 14న చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి రానున్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఆమె కనగానపల్లి మండలం, వేపకుంట గ్రామానికి వస్తున్నారు. ఈనేపథ్యంలో కనగానపల్లి మండలం వేపకుంట గ్రామంలో ఏర్పాట్లను మాజీ మంత్రి పరిటాల సునీత పరిశీలించారు. టీడీపీ నేత చంద్రబాబు అరెస్ట్ సమయంలో ఆందోళనతో వేపకుంట గ్రామానికి చెందిన బెస్త నారాయణ మరణించారు. గత ఏడాది సెప్టెంబర్ 15న ఆయన మరణించారు. ఆయనకు భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. నారాయణ మృతితో వారు తీవ్ర విషాదంలో ఉండిపోయారు. అలాగే రామగిరి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన కొంపల్లి వెంకటరాముడు కూడా మరణించారు. ఆయన తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్ ఛార్జిగా ఉన్నారు. చంద్రబాబు అరెస్ట్ తో తీవ్ర ఆందోళనతో గత ఏడాది అక్టోబర్ 13న మరణించారు. వెంకటరాముడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈరెండు కుటుంబాల్ని భువనేశ్వరి పరామర్శించి ఆర్థిక సాయం చేయనున్నట్లు మాజీ మంత్రి పరిటాల సునీత తెలిపారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్ట్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది చనిపోయారని.. వారి కుటుంబాల్ని ఆదుకుంటామని ఆ రోజే భువనేశ్వరి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం అందరి కుటుంబాల్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయం చేస్తున్నట్టు వివరించారు. కార్యకర్తలకు పార్టీ ఎంత అండగా ఉందని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ అని సునీత అన్నారు.

# నారా భువనేశ్వరమ్మ పర్యటనను విజయవంతం చేయండి - బికె



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నాయకులతో సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ అభ్యర్థి బికె పార్థసారథి సమావేశం నిర్వహించారు. మన జాతీయ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక చనిపోయిన పెనుకొండ దర్గాపేటకు చెందిన ఆర్ఆర్ రహీమ్ కుటుంబాన్ని పరామర్శించడానికి 14-02-2024వ తేదీన సాయంత్రం 4గంటలకు విచ్చేయుచున్న జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరమ్మ నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా పెనుకొండ నియోజకవర్గానికి విచ్చేయుచున్న సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, జిల్లా యాదవ సాధికారక అధ్యక్షులు కేశవయ్య, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చిన్న వెంకటరాముడు, కన్వీనర్లు, రవి శంకర్, సిద్దయ్య, సిద్ధ లింగప్ప, గొల్లపల్లి బాబుల్ రెడ్డి, గొందిపల్లి సూర్యనారాయణ రెడ్డి, జనసేన లోకేష్, రాజేష్ కన్నా, నాగప్ప, సిఫారం చంద్ర, దొంతి లక్ష్మీనారాయణ, ఆంధ్రూస్, ప్రభంజన్ కుమార్, సానిపల్లి సూరి, శ్రీనివాసులు, జిరాక్స్ సీనా, వెంకటేష్, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ విగ్రహ ఊరేగింపు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సోమందేపల్లి గంగమ్మ విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. మాఘ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సంజీవ రెడ్డి, పూజారి శంకర, అంగజాల నర్సింహులు, అశోక్, శీన, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్కా చెల్లెమ్మలకు బాసటగా వైఎస్సార్ ఆసరా పథకం

**-నాలుగవ విడత వైఎస్సార్ ఆసర పథకం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కేవి ఉషాశ్రీచరణ్**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మరియు పెనుకొండ నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేవి ఉషా శ్రీ చరణ్ సోమవారం పెనుకొండ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన నాలుగవ విడత వైఎస్సార్ ఆసరా పథకాల లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాల్మీకి మంగమ్మ, హిందూపూర్ పార్లమెంట్ వైఎస్సార్సీపీ అభ్యర్థి బోయ శాంతమ్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి అక్కడికి భారీగా విచ్చేసిన మహిళలను ఉద్దేశించి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో మహిళలకు ఎలాంటి విలువ ఇవ్వలేదని, మహిళలను పసుపు కుంకుమ పేరుతో మోసం చేసిన పార్టీ టీడీపీ అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్ర చేస్తున్న సందర్భాల్లో మహిళలంతా కలిసి తమ కష్టాలు తెలుపగా తన ఆలోచనల నుండి వచ్చిన పథకమే చేయూత మరియు ఆసరా పథకాలని అన్నారు. నేడు రాష్ట్రంలో ప్రతి పేద మహిళ ఆడబిడ్డ గర్వంగా ఆర్థికంగా తల ఎత్తుకుని ఉంటుందంటే అందుకు కారణం మన ప్రియతమ నాయకుడు సీఎం జగన్ అన్నే అని తెలుపుతూ, కరోనా లాంటి కష్ట కాలంలో కూడా మన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆగలేదని ఇలాంటి ప్రభుత్వాన్ని మళ్ళీ భారీ మెజారిటీతో గెలిపించి, జగన్ అన్నని మళ్ళీ సీఎంగా చేసుకోవాలని కోరారు. అనంతరం మహిళలకు మెగా చెక్కును పంపిణీ చేసి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ అక్కడకు విచ్చేసిన మహిళలతో సెల్ఫీ దిగి వారి ఉత్సాహాన్ని మరింత రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు, ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామాంజినప్ప, సీనియర్ నాయకులు పుప్పం సుధాకర్ రెడ్డి, మండల కన్వీనర్ నాగలూర్ బాబు, సింగల్ విండో అధ్యక్షులు సల్ల ప్రకాష్, మాజీ మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసులు, రాంపురం గోపాల్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్పందనలో కనిపించని అధికారులు



**రొద్దం, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించాలన్నది ప్రభుత్వ ఆదేశం అయితే రొద్దం తహశీల్దార్ కార్యాలయంలో అందుకు భిన్నంగా ఉంది. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఐదుగురు అధికారులు హాజరయ్యారు. మరికొంత మంది అధికారులు అసలే హాజరు కాలేదు. హాజరైన అధికారులు కొద్దిసేపటికే హాజరు పట్టికపై సంతకాలు పెట్టి వెళ్లిపోయారు. ముఖ్యంగా నూతన తహశీల్దార్ యం లక్ష్మీనారాయణ హాజరు కాకపోవడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంచార్జ్ తహశీల్దార్ చంద్రశేఖర్, ఖలీల్ భాషాకు వివరణ కోరగా ఎమ్మార్వో సెలవులో ఉన్నారని తెలిపారు. సోమవారం స్పందన కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి ప్రజలు తమ సమస్యలు తెలపడానికి తహశీల్దార్ కార్యాలయానికి వస్తే అక్కడ సంబంధిత శాఖ అధికారులు హాజరు కాకపోవడంతో ప్రజలు వేచి చూసి వెనుదిరిగారు. స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశిస్తున్న మండల స్థాయి అధికారులు పాటించడం లేదని పలువురు ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన ఆల్ ఇండియా

# బంజారా సేవా సంఘం నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సోమవారం గోరంట్ల మండల తహసీల్దార్‌ను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అలానే గోరంట్ల మండలంలో బంజారా భవన్ కు సంబంధించిన విషయం గురించి చర్చించడం జరిగింది. అలానే ప్రతి బంజారా తండాలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా పరిశీలన చెయ్యాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఎస్ ఆంజనేయులు నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు రవి నాయక్, బాలు నాయక్, వసంత నాయక్, గోరంట్ల మండల కమిటీ అధ్యక్షులు ఘనే నాయక్, మండల జనరల్ సెక్రెటరీ పరమేష్ నాయక్, రమేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, క్రిష్ణ నాయక్, అక్కులే నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ రేణుక ఎలమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎలమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. పట్టణంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో రెండు రోజుల నుండి విశిష్ట పూజలు జరుగగా సోమవారం పురోహితులు నాగేంద్రశర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచే యజ్ఞయాగాదులు చేపట్టి విగ్రహ ప్రతిష్ఠను చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ వాసులు పెద్ద ఎత్తున తెల్లవారుజాము నుంచే భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజలో పాల్గొన్న భక్తాదులతో తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాలను ఆలయ నిర్వాహకులు అందజేశారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె పార్థసారథి, సత్యసాయి జిల్లా భాజపా అధ్యక్షులు శేఖర్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కెటి శ్రీధర్‌లు పాల్గొన్నగా, వీరికి ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు పూజలో పాల్గొని రాష్ట్ర సుభిక్షంగా వుండే విధంగా అమ్మవారు ప్రసాదించాలని వారు కోరారు.

# 'నిజం గెలవాలి' కార్యక్రమంను జయప్రదం చేద్దాం

**- సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో తల్లడిల్లి మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శలో భాగంగా నారా భువనేశ్వరి బుధవారం అనగా 14.02.2024 సాయంత్రం 3 గంటలకు పెనుకొండ పట్టణంలోని దర్గా పేటకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఆర్ఆర్ రహీం కుటుంబ సభ్యులను పరామర్శించుటకు వస్తున్నారు. కావున నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు మరియు ప్రజలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాను విజయవంతం చేద్దామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీమతి సవితమ్మ కోరారు. అనంతరం రహీం కుటుంబ సభ్యులతో సవితమ్మ తెలిపారు.

## సచివాలయం, రైతు భరోసా కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలంలోని కొండమ నాయుని పాల్యం గ్రామ సచివాలయ, రైతు భరోసా కేంద్రం భవనాలను సోమ వారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దారెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ ముఖ్యమంత్రి శ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి 2 వేల కుటుంబాలకు ఒక సచి వాలయంను, రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజల చెంతకు చేర్చారన్నా రు. రైతు భరోసా కేంద్రా ల ద్వారా రైతులకు అవసరమైన నాణ్య మైన విత్తనాలను అందజేయడంతో పాటు పంటకు మందులను పంట కోత అనంతరం గిట్టుబాటు ధరను కల్పిస్తూ ధాన్య కొనుగోలు చేయడం ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారానే చేపట్టిందన్నారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా నాయ కులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికా రు. కార్యక్రమంలో ఎంపీడీవో అంజినప్ప, ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, సర్పంచ్ రాఘవ, నాయకులు మధు సూదన్ రెడ్డి, సచివాలయ ఉద్యో గులు పలువురు నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు జిరాక్స్ ప్రింటర్ మిషన్ వితరణ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ కు సోమ వారం సీఎం గంగిరెడ్డి జిరాక్స్ ప్రింటర్ మిషన్ ను వితరణ చేశారు. హై స్కూల్ సిబ్బంది జిరాక్స్ కోసం సుదూర ప్రాంతం వెళ్ళవలసి ఉండటంతో గ్రహించిన విశ్రాంత విజయ బ్యాం క్ ఉద్యోగి గంగిరెడ్డి స్కూల్ సిబ్బంది ఇబ్బంది పడకుండా జిరాక్స్ మిషన్ ను వితరణ చేసినట్లు తెలిపారు. పాఠశాలకు ప్రిటర్ జీరాక్స్ అందచేసిన దాతకు ప్రధానోపాధ్యాయురాలు శిరీష రెడ్డి, ఉపా ధ్యాయులు రామాం జులు యాదవ్, మురళి, రమణా నాయక్, వెంకట్రా మిరెడ్డి, అభినందనలు తెలియజేశారు.

## నేడు ఒడిసిలో ఆసరా వారోత్సవాలు

### – హాజరు కానున్న ఎమ్మెల్యే దుద్దుకుంట

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్ నందు నేడు నిర్వహించే వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హాజరుకా నున్నట్లు మండల వైసీపీ నాయకులు తెలిపారు. సమావేశానికి డ్వాక్రా సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు వైసీపీ నాయకులు సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు యానిమేటర్లు పాల్గొనాలని మండల కన్వీనర్ మద్దేరాజు నాయుడు కోరారు.

## తహశీల్దారుగా ఖాజాబీ బాధ్యతలు స్వీకరణ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఓబులదేవరచెరువు మండల తహసిల్దా రుగా ఖాజాబీ సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తు న్న తాహ సిల్దార్ రామనాథరెడ్డి, సాధారణ ఎన్నికల్లో భాగం గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అన్నమయ్య జిల్లా గుర్రం కొండ నుండి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లా డుతూ ప్రజలకు, రైతులకు అందుబా టులో ఉండి తన సేవలు అందిస్తానని తెలిపారు. భాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ కు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్టియు జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని మావనరుల కేంద్రం లో సోమవారం ఎస్టి యు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడిగా గజ్జల హరిప్రసాద్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా రామాం జనేయులు యాదవ్, అసోసియేట్ అధ్య క్షులుగా జవహర్, కార్యదర్శిగా వెంకటే శ్వర్లు అదనపు కార్య దర్శిగా వెంకటరమణా నాయక్ ఎన్నిక కావడం జరిగింది. సందర్భంగా మండల ఉపాధ్యాయులు వారి ని పూలమాల లు, దుశాలవులతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖా ధికారులు గోపాల్ నాయక్, సుబ్బిరెడ్డి మాట్లాడుతూ ఉపా ధ్యాయ విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతూ అనేక ఉద్యమాలు చేస్తూ ఉపాధ్యాయ పక్షపాతి సంఘంగా నిలిచింద న్నారు. నిత్యం ఉపా ధ్యాయులకు అందు బాటులో ఉంటూ సమస్యల సాధనే ధేయంగా పనిచేస్తున్న మండల ఉపాధ్యా యుడు హరి ప్రసాద్ రెడ్డి జిల్లా అధ్యక్షుడిగా అవకాశం రావడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. మండల ఉపాధ్యా యులుగా పనిచేస్తూ జిల్లా పదవులు పొందిన రామాంజులు యాదవ్, జవహర్, వెంకటేశ్వ ర్లు, వెంకట రమణ నాయక్ లను అభినందించారు. జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి మాట్లా డుతూ ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ని రద్దు చేయా లని, పిఆర్సి, డిఏ బకాయిలను , పిఎఫ్ ఎపిజి ఎల్ఐ లోన్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.




## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న కందికుంట..



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని టి. సదుం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరాములు స్వామి దేవాలయం నందు సోమవారం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కంది కుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. ముందు గా కొక్కంటి క్రాస్ లోని కొండా ఫ్యామిలీ వారి నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్స వంలో నిర్వహించి నటువంటి శివ పార్వతుల కల్యా ణంలో పాల్గొని వారి ఆతిథ్యం స్వీకరించా రు. అనంతరం టి. సదుం లోని శ్రీరాముల స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో బంగారు క్రిష్ణ మూర్తి, మండల కన్వీ నర్ తొట్లి రెడ్డిశేఖరరెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, కొండా మల్లికార్జున, క్లస్టర్ ఇంచార్జి పీజీ మల్లికార్జున, సోంపా లెం నాగభూషణం, తెలుగుదేశం సీనియర్ నాయకులు మారేపల్లి శివారెడ్డి, బూత్ కన్వీనర్లు రవీంద్రా రెడ్డి, సయ్యిద్ వలి, నాగ భూషణం, వాల్మీకి అశోక్, రమణయ్య ఉత్తన్న నాయక్, జనసేన నాయకులు: అమర్, తలారిశంకర, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, సూరి, అశోక్, శ్రీరాములు, జ్యోతిశ్వర్, దేవరకొండ మధు, రమేష్, గణేష్, తంగేదికుంట వెంక టేష్, శంకర, నక్కల శ్రీరాములు, నక్కల వెంకటనారాయణ, రామకృష్ణ, పెద్దన్న, ముస్లిం యూత్: షబ్బీర్, ఇంతియాజ్, సిద్దిక్, కలందర్, కలం దర్, కాలేశా, శైక్సా వలి, మారేపల్లి రాజా రెడ్డి ప్రదీప్ కుమార్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, హరినాథ్, రాజు కుమార్, శబరి, ముని కుమార్ మంకముతక శ్రీరాములు, చరుపల్లి శ్రీరాములు, చారుపల్లి హరీష్, రెడ్డెప్ప పాల్గొన్నారు.

## పలువురు బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండల కేంద్రంలో సోమ వారం పుట్టపర్తి శాసనసభ్యులు పలువురి బాధితులను పరామర్శిం చారు అనారోగ్యం కారణంగా మృతి చెందిన కొంగటి చంద్రశేఖర్ పార్తివదేహానికి నివాళులర్పించి కుటుంబానికి ధైర్యం చెప్పాడు. కొద్దిరోజుల క్రితం మృతి చెందిన హితాయతుల్లా భార్య సల్మాని ఓదార్చి వైఎస్ఆర్సిపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ధైర్యం చెప్పి కొంత ఆర్థిక సాయం అందించారు. కొద్ది రోజుల క్రితం మృతి చెందిన జిక్రియ ఇంటికి వెళ్లి వారి కుటుంబం పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించారు. తదుపరి వైఎస్ఆర్సిపి కార్యకర్త బాలచంద్ర మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి భార్య శృతిని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. వాణిజ్య విభాగ అధ్యక్షులు మహేష్ అమ్మ శ్రీ మతమ్మ కొద్ది రోజుల క్రితం మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబీకులను పరామర్శిం చారు. అవటాల వీధిలో నివాసం ఉండే వైయస్సార్సీపి కార్యకర్త బెల్దార్ మహబూబ్ సాహెబ్ అనారోగ్యానికి గురికావడంతో వారి ఇంటికి వెళ్లి కుటుం బాన్ని పరామర్శించి కొంత ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్ర మంలో బుక్కపట్నం మండలం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజం గెలవాలి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొర్తికోట గ్రామానికి మంగళవారం విచ్చే యుచున్న టీడిపి అధినేత నారా చంద్ర బాబు నాయుడు సతీమణి, నారా భువనేశ్వరమ్మ, "నిజం గెలవాలి" కార్యక్రమం విజయవంతం చేయాలని తెలుగు యువత మండల అధ్యక్షు డు కావడి ప్రవీణ్ కుమార్, ఒక ప్రకటనలో కోరారు. ఆమె పర్య టనలో భాగంగా నేడు 13వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు కదిరి అసెంబ్లీ నియోజక వ ర్గం లోని అలీపూర్ తాండ వద్ద ప్రవేశించి అక్కడి నుండి కోనేరు మీదుగా హిందూపూర్ క్రాస్, అమీన్ నగర్ ,8వ వార్డులో చంద్ర బాబు, అక్రమ అరెస్టుతో మనోవేదనకు గురై మృతి చెందిన టిడిపి యువ నాయకులు ప్రకాష్, కుటుంబ సభ్యులను పరామ ర్శించి ఓదార్చడం జరుగుతుంది. మండల పరిధిలోని తెలుగు దేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, పెద్ద ఎత్తున హాజరై పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## ఆటో బోల్తా.. వ్యక్తి మృతి



నల్లమాడ, మేజర్న్యూస్ : మండల కేంద్రానికి సమీపాన ఆర్డీటీ ఆస్పత్రికి వద్ద మలకవేముల నుంచి నల్లమాడకు ప్రయాణికులతో వస్తున్న ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఓడీసీ మండలం కొండకమర్ల గ్రామానికి చెందిన మేకల లక్ష్మన్న (63) మృతి చెందారు. ప్రయాణికుల తెలిపిన మేరకు.. ఆర్డీటీ ఆస్పత్రి రోడ్డు ప్రక్కన విద్యుత్ లైన్లను కొత్తగా ఏర్పాటు చేస్తున్నారని, మలకవేమల నుంచి వస్తున్న ఆటోపైన క్యారియర్ ఏర్పాటు చేశారని, అందులో లగేజీవేయడంతో పైన వెళ్తున్న విద్యుత్ వైర్లు ఆటోకు తగులుకోవడంతో ఆటో బోల్తా పడడం జరిగిందని, ఆటో కింద లక్ష్మన్న పడడంతో మృతి చెందినట్లు తెలిపారు. తన భర్త మృతికి కారణమైన ఆటో డ్రైవర్, విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని నల్లమాడ పోలీసులకు మృతుడి భార్య ఫిర్యాదు చేశారు.

## తహశీల్దార్‌గా రామనాథరెడ్డి బాధ్యతలు స్వీకరణ



అమడగూరు, మేజర్ న్యూస్ : అమడగూరు తహసి ల్దార్ గా రామనాథరెడ్డి సోమవారం బాధ్య తలు స్వీకరించారు. ఈయన ఓడి చెరువు తాసిల్దార్ గా పనిచేస్తూ ఎన్నికల సంఘం ఆదే శాల మేరకు అమ డగూరు తహసిల్దార్ గా బదిలీపై వచ్చా రు. నూతనంగా బాధ్య తలు చేపట్టిన తహసిల్దార్ రామ నాథరెడ్డికి రెవిన్యూ సిబ్బంది పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహ సిల్దార్ వెంకటరెడ్డి, ఆర్ఐ ఈశ్వరయ్య, సర్వే యర్ రాఘవ, వీఆర్వోలు నాగప్ప, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడాదిగా వేతనాలు చెల్లించలేదని స్వచ్ఛ భారత్ కార్మికుల నిరసన

ఓబులదేవరచెరువు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్వచ్ఛభారత్ లో పనిచేస్తున్న కార్మికులకు 12 నెలలుగా వేతనాలు చెల్లించలేదని ఇప్పటికైనా మా వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యా లయం ఎదుట కార్మి కుల నిరసన వ్యక్తం చేశారు. గతంలో సైతం మా వేతనాల కోసం నిరసన తెలియజేశామని రేపు మాకు అం టూ కాలం గడిపేసారని ఇంతవర కు అధికారు లు తమకు వేతనాలు మంజూర య్యేలా చర్యలు తీసుకోక పోవడంపై మండిపడ్డా రు. ఇలా అయితే కుటుంబా లను ఎలా పోషించు కోవాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్ప టికైనా మా వేతనాలు మంజూరుకు కృషి చేయాలని మండల తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం సమర్పించారు. పత్రం అందజేసిన వారి లో రామప్ప, శ్రీరాము లు, లక్ష్మీ నారాయణ, రత్న మ్మ, అంజనప్ప, ఉమాదేవి, గంగు లమ్మ, రమేష్, బాబు ఉన్నారు.



# వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించండి

- సూపర్ సిక్స్ హామీలతో ప్రతి ఇంటికి సంక్షేమం
- పార్టీలోకి చేరిన కార్యకర్తలు గెలుపే ధ్యేయంగా పని చేయాలి
- కదిర తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్
- కందికుంట సమక్షంలో 50 కుటుంబాలు చేరిక

కదిరి, మేజర్‌న్యూస్ : ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో వ్యవస్థలను దుర్వినియోగం చేసి, దౌర్జన్యాలకు పాల్పడుతున్న వైకాపాను ఎన్నికలలో చిత్తు చిత్తుగా ఓడించాలని కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ పరిధిలో 34 వార్డు వీవర్స్ కాలనీకి చెందిన 50 కుటుంబాల వారు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరగా.. పార్టీలో చేరిన వారికి కందికుంట వెంకటప్రసాద్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు నమ్మి ఓట్లు వేశారని, అధికారం వచ్చాక దాడులు, దౌర్జన్యాలు, ఇసుక మాఫియా, మట్టి మాఫియా, దోపిడిలు పాలన సాగిస్తున్నారని, ఈ పాలనకు స్వస్తి పలకాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలతో ప్రతి ఇంటికి లబ్ది చేకూరుతుందని, మహిళా సంక్షేమానికి మరింతగా చేయూత ఇవ్వడం జరుగుతోందన్నారు. ఇంటిలో ఎంత మంది చదువుతున్న పిల్లలందరికీ అమ్మకు వందనం పేరుతో ఒక్కొక్కరికి రూ. 15వేలు, ఏడాదికి



మూడు సిలెండర్లు ఫ్రీ, బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతులకు ఏడాదికి రూ. 20వేలు, నిరుద్యోగులకు భృతి అందించడం జరుగుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు, పార్టీలోకి చేరిన వారు అంతా తెదేపా గెలుపుకోసం కృషి చేయాలని పేర్కొన్నారు. పార్టీలోకి చేరిన వారిలో నాగే నరసింహులు, వెంకట రమణ, వెంకటేష్ , దేరంగుల వెంకటేష్, ఆదినారాయణ, సురేష్, రమణ, రామక్రిష్ణ, జయరాం, నరేస్, రమేష్, శ్రీనివాసులు, సోమశేఖర్, నాగరాజు, ఇతరులు ఉన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, క్రిష్ణమూర్తి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డికి చుక్కెదురు..

ధర్మవరం మేజర్ న్యూస్ : ధర్మవరం ఎమ్మెల్యేకేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి విద్యార్థుల నుంచి ఊహించని రీతిలో చుక్కెదురైంది. ప్రభుత్వ పనితీరు సీఎం జగన్ పరి పాలనతోపాటు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలపై విద్యార్థి లోకం తీవ్రంగా స్పందించింది. ఏకంగా వైసీపీ నిర్వ హించిన ఓనిండు సదస్సులో ఎమ్మెల్యేకేతిరెడ్డి ఎదుటే వారిపై విద్యార్థులు వ్యతిరేక బాణాలను సంధిం చడంతో బిత్తర పోవడం వారివంతైంది. ఒక్కసారిగా సదస్సులో ఊహించని ఘటనతో కొద్దిసేపు అధికార పార్టీ నాయకులు తేరుకోలేకపోయారు. చివరికి తేరుకున్న ఎమ్మెల్యే అనుచరులు ఆ విద్యార్థులను వారించి మైకు లాక్కొని పక్కకు నెట్టేసే పరిస్థితి నెలకొంది. విద్యార్థుల నుంచి వినిపించిన వ్యతిరేకత ధర్మవరం పట్టణంలో చర్చనీయాంశంగా మారిందని చెప్పుకోవచ్చు. ఇది ఇలా ఉండగా చదువుకోసమని మా పిల్లలను కాలేజ్లకు పంపితే నాయకుల వద్ద తమ మెహర్బాని కోసమని తమ పిల్లలను ఎర్రటి ఎండలోతిప్పుతూ ఇబ్బందులకు గురిచేస్తారా అంటూ తల్లిదండ్రులు సైతం మండిపడిన పరిస్థితి సోమవారం ధర్మవరంలో చోటు చేసుకుంది.

**వివరాకెల్లితే..**

వైఎస్ఆర్ విద్యార్థిసంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో మారుతీరాఘవేంద్రస్వామి కల్యాణమండపంలో "విద్యార్థుల ప్రగతి



మన జగనన్నతోనే సాధ్యం" అన్న సదస్సును నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటుకళాశాల విద్యార్థులకు ప్లకార్డులను ఇచ్చి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణ వ్యాప్తంగా ఈ ర్యాలీని నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సదస్సుకు ఎమ్మెల్యేకేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. సదస్సు ప్రారంభం కాగానే విద్యార్థినిలు ఒక్కొక్కరుగా ప్రసంగిస్తూ క్రమంగా ప్రభుత్వంపైన, ఎమ్మెల్యే కేతిరెడ్డిపై వారి ఎదుటే విమర్శల అస్త్రాలను గుప్పించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సంబంధించి కొందరు విద్యార్థులు ప్రశ్నలు వేస్తూ నిలదీస్తుంటే ఇక్కడ ఏమిజరుగుతుందో కూడా అర్థంకాక ఎమ్మెల్యే ఉక్కిరిబిక్కిరయ్యారు. విద్యార్థులకు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారే కానీ నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగమైన ఇచ్చారా, ప్రతి ఏడాది జాబ్యాలెండర్ అన్నారు. ఐదేళ్లు పూర్తీ కావస్తున్నా ఒక్కసారైన ఇచ్చారా అని విద్యార్థులు నిలదీశారు. విద్యార్థులు ప్రశ్నలకు ఒక్క సారిగా తోటి విద్యార్థులు సైతం చప్పట్లతో హర్షాధ్వానాలు చేస్తుంటే వైసీపీ నాయకుల మొఖాలు తెల్లబోయే పరిస్థితి ఏర్పడింది. సదస్సులో ఉన్న కొందరు విద్యార్థులు ఆగ్రహంతో అక్కడే ప్లకార్డులను చించివేసి తిట్లదండకాన్ని అందుకున్నారు. పరిస్థితి చెయ్యి దాటిపోతుందని గ్రహించిన ఎమ్మెల్యే అనుచరులు విద్యార్థుల ప్రసంగాలను నిలుపుదల చేసి పక్కకు పంపించేశారు. దీంతోసదస్సు అర్ధాంతరం గానే ముగించేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**కళాశాలల యాజమాన్యాలపై తల్లిదండ్రుల మండిపాటు...**

-మా పిల్లలచదువుకోసమని కాలేజీలకు పంపితే మీరు చేసే నిర్వాకం ఇదా. మీ స్వార్థం కోసం మా పిల్లలను రాజకీయాలకు వాడుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తారా. ఎర్రటి ఎండలో పట్టణమంతా తిప్పుతూ చదువులకు ఆటంకాలు కల్గిస్తారా? అంటూ పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా కళాశాలల యాజామాన్యాలపై మం డిపడ్డారు. ఎండవేడిమికి తమ పిల్లలకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారంటూప్రభుత్వ ప్రైవేటు కళాశాలల యాజామాన్యాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీటెక్ ఫలితాలు విడుదల

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**



అనంతపురము జేఎన్టీయూ విశ్వవిద్యాలయం పరిధిలో డిసెంబర్ నెలలో నిర్వహించిన బీ.టెక్ రెండవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (అర్15), (అర్19) సప్లిమెంటరీ, బీ.టెక్ రెండవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (అర్15), (అర్19) సప్లిమెంటరీ, బీ.టెక్ రెండవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (అర్20) సప్లిమెంటరీ, బీ.టెక్ రెండవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (అర్15) (లాస్ట్ ఛాన్స్) బీ.టెక్ రెండవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (అర్15) (లాస్ట్ ఛాన్స్) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య ఇ. కేశవరెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా పలితాల కోసం జే ఎన్టియు ఏ వెబ్ సైట్‌డబ్ల్యూడబ్ల్యూ.డబ్ల్యూ. జేఎన్టీయూఏ.ఏసి.ఇన్‌ను సంప్రధించాలని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారంకోసమే స్పందన : ఎస్పీ

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా వారి సమస్యలను తక్షణం పరిష్కరించడమే స్పందన కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి సూచించారు. బిరాష్ట్ర ప్రభుత్వం ప్రజల యొక్క సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే సదుద్దేశంతో తలపెట్టిన స్పందన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి నిర్వహించి స్పందన కార్యక్రమంలో ఫిర్యాదుదారులు నుండి 30 అర్జీలు స్వీకరించారు. పోలీస్ కార్యాల యానికి వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన ఫిర్యాదు దారుల నుండి ఎస్పీ అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఎన్ విష్ణు , లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, డిసిఆర్బి సిఐ సతీష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# రైతు భరోసా కేంద్రాల ద్వారా కంది కొనుగోలు చేస్తాం

**రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో కంది రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని,రైతుబరాస కేంద్రాల ద్వారా కంది పంటను దశలవారీగా కొనుగోలు చేస్తామని ఏడిఏ లక్ష్మనాయక్ పేర్కొన్నారు. సోమవారం రాయదుర్గం పట్టణంలో వ్యవసాయ సలహా మండలి




సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2023 లో సాగుచేసిన కంది రైతుల నుండి ప్రభుత్వం సివిల్ సప్లై ద్వారా రోజువారి ఆధారిత ధర ప్రకారం మద్దతు ధర ఇచ్చి మార్కెట్ రేటు కు తక్కువ కాకుండా రైతుల నుండి కంది, జొన్నను రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని తెలిపారు. దీని ద్వారా రైతులకు రవాణా, సంచులకు అయ్యే ఖర్చు తగ్గించడమే కాకుండా మధ్య దళారులను నమ్మి మోసపోవుటకు వీలు కాదు అని తెలియజేశారు. రబీ 2023 ఈ పంట నమోదు కార్యక్రమం ఈనెల 15వ తారీఖున కు ముగుస్తుందని తెలిపారు .ఎవరైనా ఈ కేవైసీ పూర్తి కాని రైతులు ఉంటే వీలైనంత త్వరగా పూర్తి చేయించుకోవాలని తెలియజేశారు. మార్చ్ నెలలో పిఎం కిసాన్ 16వ విడత మంజూరు చేస్తున్నారు కనుక ఎన్పీసీఐ , ఈ కేవైసీ చేయించుకోని రైతులు తక్షణమే రైతు భరోసా కేంద్రాన్ని సంప్రదించి పూర్తి చేసుకొని 16వ విడత పీఎం కిసాన్ ను పొందగలరని తెలియజేశారు . చివరిగా వ్యవసాయ సలహా మండలి సభ్యులు రైతులకు తార్పల్లిండ్లు బిందు సేద్యం పరికరాలు రైతులకు సబ్సిడీలు అందించాలని మరియు పండ్ల మొక్కలను సబ్సిడీలో ఇవ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాయదుర్గం, మండల వ్యవసాయ సలహా మండలి సభ్యులు మరియు ఇతర రైతులు పాల్గొనడం పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీహార్ తరహాలో ఆటవిక, రాక్షస పాలన

**-బాబు షూరిటీ భవిష్యత్తుకుగ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో తెదేపా నేతల వ్యాఖ్యలు**



**ధర్మవరం మేజర్ న్యూస్** రాష్ట్రంలో బీహార్ తరహాలో ఆటవిక, రాక్షస పాలన కొనసాగుతుందని మరో మూడు నెలల్లో రాక్షస పాలనకు ప్రజలు ముగింపు పలకనున్నారని ధర్మవరం మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు.బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం ధర్మవరం మండలంలో నీ పలు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి మహిళలకు అందించే మహాశక్తి పథకాలతో పాటు, నిరుద్యోగ యువతకు యువగళంనిధి ద్వారా ఇవ్వనున్న నిరుద్యోగభృతి,రైతులకు అందించే అన్నదాత పథకాలను కరపత్రాలు ద్వారా ఓటర్లకు అందించి పథకాలు వివరాలను తెలియజేశారు.రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పోకడలతో మొండిగా ముందుకెళ్తున్నారని రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలకు కనీస అవసరాలు తీర్చడంలో వైసిపి ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని ధరల పెరుగుదలను అరికట్టడంలో రాష్ట్రంలో ఉన్న విజిలెన్స్ వ్యవస్థ వైసిపి ప్రభుత్వ హయాంలో పూర్తిస్థాయిలో నిర్వీర్యమైపోయిందని తెదేపా నాయకులు తీవ్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. ప్రజా సమస్యలు తెలుసుకుని టిడిపి ప్రభుత్వం ఇచ్చిన తర్వాత వారి సమస్యలు పరిష్కరించడం కోసం ఫిర్యాదులు స్వీకరిస్తున్నామన్నారు. ఫిర్యాదుల కోసం ప్రచార రథానికి ప్రత్యేక బాక్స్ ఏర్పాటు చేశామని వారు పేర్కొన్నారు. ఫిర్యాదుల బాక్సులో భారీ ఎత్తున సమస్యలపై ఆయా గ్రామాల ప్రజలు వినతి పత్రాలు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి మేకల రామాంజనేయులు, మాజీ మండల కన్వీనర్ గోట్లురు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు చిగిచెర్ల రాఘవరెడ్డి, రాంపురం శీనా, భీమనేని విజయసారథి చౌదరి, అమర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరమ్మ

# పర్యటనను విజయవంతం చేద్దాం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా సత్యసాయి జిల్లాలో మూడు రోజుల పాటు తేదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరమ్మ పర్యటించనున్నారని, ఈ కార్య క్రమన్ని విజయవంతం చేయాలని సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షుడు బికె పార్థసారథి కోరారు. ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొంటు ఇటీవల చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేసిన కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది ఆయన అభిమానులు, కార్యకర్తలు మనస్థాపం చెంది మరణించడం జరిగిందని, వారిని పరామర్శించడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఆమె పర్యటించనున్నారన్నారు. దీనిలో భాగంగానే ఈ నెల 13, 14, 15వ తేదిలలో సత్యసాయి జిల్లాలో పర్యటించనున్నారని, 13న పుట్టపర్తి, కదిరి, ఓడిసి, 14న ధర్మవరం, రామగిరి, పెనుకొండ, 15న హిందూపురం, మడకశిరలలో పర్యటించి మనస్థాపంతో మృతి చెందిన తేదేపా కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు ఆ కుటుంబానికి ఆర్థిక చేయూత అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, రాష్ట్ర వాల్మీకి కార్యవర్గ సభ్యులు బెల్లాల చెరువు చంద్ర, మైనార్టీ యువ నాయకులు ఉమర్ ఖాన్, రామ్మోహన్, వేణుగోపాల్, జయరాం, అజమతుల్లా, నరసారాంతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపు ధర్మవరంలో చేనేతల ఆత్మీయ సమావేశం

**-హాజరుకానున్న నారా భువనేశ్వరి**
**-ఎన్నికలకు ముందు చేనేతలను ఏదో ఉద్ధరిస్తున్నట్లు వైసిపి నాయకుల డ్రామాలు**
**-ధర్మవరంలో ఐదేళ్లుగా 57 మంది ఆత్మహత్యలకు ఒడిగట్టారు**



**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మవరం నియోజకవర్గ తెదేపా అభ్యర్థి పరిటాల శ్రీరామ్ గారి ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ధర్మవరం పట్టణంలో గల గాంధీ నగర్ లో ఉన్న శ్రీ రాఘవేంద్ర స్వామి కళ్యాణమండపం నందు జరగనున్న నారా భువనేశ్వరి గారి చేనేత ఆత్మీయ సమావేశాన్ని విజయవంతంచేయాలి టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, ధర్మవరం పట్టణంలో గతంలో ఎన్నడూ జరగని రీతిలో చేనేతల ఆత్మీయ సమావేశాన్ని సమిష్టిగా విజయవంతం చేసుకుందామని,గత ఐదేళ్లుగా వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేతల బతుకులు ఛితికిపోయాయ%అ%నారు. పెరుగుదల తో పాటు ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రోత్సాహకాలు కరువై చేనేతలు వాడే ముడిపట్టు ధరలు అమాంతంగా 300? శాతం పెరగడం వల్ల పెరిగిన ధరలతో నేసిన చీరలకు సరైన గిట్టుబాటు ధర దూరమయ్యారన్నారు. పట్టణంలోనే దాదాపు 57 మంది చేనేత కార్మికులు ఆకలి చావులు,ఆత్మహత్యలకు పాల్పడ్డారనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమీపిస్తున్నాయని వైసిపి నాయకులు కొత్త డ్రామాలు మొదలుపెట్టారని ఏదో పదిమంది చేనేత కార్మికులకు ఎక్స్ గ్రేషియా చెల్లించి చేతులు దులుపుకుందామని చూస్తున్నారని వారు విమర్శించారు. ఆత్మహత్యలకు పాల్పడిన 57 చేనేత కుటుంబాలకు తక్షణమే ఎక్స్ గ్రేషియా చెల్లించాలని తెదేపా నాయకులు వైసిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈనెల 14న జరగనున్న నారా భువనేశ్వరి ఆత్మీయ సమావేశంలో వీటి అన్నింటి పైన చర్చించి నారాభువనేశ్వరి దృష్టికి చేనేతల సమస్యలను తీసుకువెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించడంతోపాటు, గత తెదేపా హయాంలో చేనేతలకు ఇచ్చే ప్రోత్సాహకాలు అన్నింటిని పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని నారాభువనేశ్వరిని కోరడం జరుగుతుందన్నారు. ప్రతి వార్డు నుంచి మహిళా చేనేత కార్మికులను ఆత్మీయ సమావేశానికి పెద్ద ఎత్తున మహిళా చేనేత కార్మికులను తరలించి సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, పరిచే సుధాకర్, భీమనేని ప్రసాద్ నాయుడు, పురుషోత్తమ గౌడ్, కత్తుల బాబ్జి, బొట్టు కిష్ట, గరుగు వెంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉషశ్రీ బెదిరింపులకు

# పెనుకొండ వాసులు భయపడరు: బికె

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మంత్రి ఉషశ్రీ బెదిరింపులకు పెనుకొండ నియోజకవర్గ ప్రజలకు భయపడరని సత్యసాయి జిల్లా అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోమందేపల్లిలో జరిగిన ఆసరా కార్యక్రమానికి హాజరు కాకపోతే లబ్దిదారులకు పథకాలను రద్దు చేస్తామని బెదిరించడం సరికాదని, ఆ రాజరికపోకడలను తగ్గించుకోవాలని ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో బెదిరింపులకు చోటు లేదని, కళ్యాణదుర్గ వాసులు నిన్ను భరించలేక ఇక్కడికి పంపారని, అక్కడ పనిచేయని సత్తా ఇక్కడకు పని వస్తుందని మీ నాయకుడు భావించడం సిగ్గు చేటన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, నీ ఆటలు ఇక రెండు నెలల పాటేనని లబ్దిదారులు ఎవరు భయపడే అవసరం లేదని వారికి ఎటువంటి అన్యాయం జరగకుండా తాము అండగా నిలుస్తామని వారి నిలిపివేసిన నిధులను ప్రభుత్వం రాగానే తాము చెల్లిస్తామని ఆయన భరోసా ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా పద్దతి మార్చుకొని ప్రజాస్వామ్య విలువలను ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, రాష్ట్ర వాల్మీకి కార్యవర్గ సభ్యులు బెల్లాల చెరువు చంద్ర, మైనార్టీ యువ నాయకులు ఉమర్ ఖాన్, రామ్మోహన్, వేణుగోపాల్, జయరాం, అజమతుల్లా, నరసారాంతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ రహీం

# కుటుంబ సభ్యులను కలిసిన బికే



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బికే పార్థసారథి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కీర్తిశేషులు ఆర్ఆర్ రహీం కుటుంబ సభ్యులను కలిసి నారా భువనేశ్వరి పర్యటన వివరాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమం పెనుకొండ పట్టణంలో 14.02.2024వ తేదీన సాయంత్రం 04.00 గంటలకు దర్గా పేటకు చెందిన కీర్తిశేషులు ఆర్ఆర్ రహీం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందిస్తారన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో తల్లడిల్లి మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శలో భాగంగా నారా భువనేశ్వరి గారు పెనుకొండ పర్యటిస్తున్నారన్నారు. అనంతరం పెనుకొండ పట్టణంలో నారా భువనేశ్వరి పర్యటన రూట్ మ్యాప్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు చిన్నప్పయ్య, జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి చిన్న వెంకటరాముడు, కన్వీనర్లు, రవిశంకర్, సిద్దయ్య, సిద్ధ లింగప్ప, జావీద్, వాజిద్, షౌకత్, సయ్యద్, శ్యామున్, నజీర్, ప్రసాద్, సూరి, శ్యాము, తదితరులు పాల్గొన్నారు.

# ముద్ర రుణాలపై బ్యాంకర్ల నిర్లక్ష్యం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండలంలో చేనేత కార్మికులు నేతపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. మండలంలో 75% చేనేత వృత్తిపై ఆధారపడి బతుకుతున్నారు. అయితే ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు చేనేత కార్మికులకు అందడం లేదని అందుకు బ్యాంకర్ల నిర్లక్ష్యం చేస్తున్నా రంటూ సోమవారం చేనేత అనంతపురం ఐక్యవేదిక అధ్యక్షుడు నారాయణస్వామి ఆధ్వర్యంలో కార్మికులు కలిసి తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ యాడికి లో చేనేత పై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారు చాలామంది ఉన్నారని, ముడి సరుకులు కొనుగోలు చేసి స్థోమతలేక మాస్టర్ వీవర్స్ వ్యావర్స్ పై జీవనం సాగిస్తూ చాలా ఇబ్బందులకు గురవుతూ, పలువురు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతు న్నారన్నారు. ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పీఎం పిజీపి స్కీమ్ రాయితీని కార్మికులకు అందజేయాలన్నారు. ఈ స్కీం పై బ్యాంకర్ల నిర్లక్ష్యం వైఖరిని అవలంబిస్తున్నారని కార్మికుల్ని చిన్నచూపు చూస్తున్నారంటూ ఆరోపించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, ఆదినారా యణ, హనుమప్ప, పవన్, శ్రీధర్ తో పాటు పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# నేడు పుట్టపర్తికి నారా భువనేశ్వరి రాక

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నేడు పుట్టపర్తి నియోజకవర్గంలో పర్య టించనున్నారు. సోమవారం సత్యసాయి విమానాశ్రయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రయానికి ఆమె చేరుకోనున్నారు. ఇక్కడి నుంచి పుట్టపర్తి మండలం గాజులపల్లి గ్రామానికి, అలాగే ఒడిసి మండలంలోని గాజుకుంటపల్లి గ్రామాలలో పర్యటించనున్నారు. ఆమె పర్యటన నేపథ్యంలో ముందస్తుగా సోమవారం నియోజకవర్గంలోని రెండు గ్రామాలను పర్యటించి బాధిత కుటుంబాలకు సమాచారం అందించారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పల్లెపుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని గోకులంలో అనారోగ్యంతో బాధపడుతున్న చిన్న హోటల్ నడుపుకుంటున్న రాజు ని పరామర్శించారు. సోమవారం అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిసి మాజీ మంత్రి పల్లె రాజు ను పరామర్శించి వైద్య చికిత్సల కోసం కొంత ఆర్థిక సహా యం అందించారు. అధైర్య పడవద్దని టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



# నాయీ బ్రాహ్మణులకు కొండంత అండ వైఎస్సార్సీపీ

**-ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి**

**-వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు**

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయీ బ్రాహ్మణుల కుటుంబాలకు మునుపెన్నడూ లేనంతగా తోడ్పాటు అందిస్తున్నారని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి అన్నారు. బుక్కరాయసముద్రం మండల పరిధిలోని ఎస్.ఆర్.ఐ. టి ఇంజనీరింగ్ కళాశాలలో నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆలూరు సాంబశివారెడ్డి, ఎం. వీరాంజనేయులు హాజర య్యారు. సాంబ శివారెడ్డి మాట్లాడుతూ.. నాయీ బ్రాహ్మణులకు జగనన్న ప్రభుత్వం దేశ చరిత్రలోనే అరుదైన గౌరవాన్ని కల్పించింద న్నారు. 2019 ముందు నాయీ బ్రాహ్మణులకు చంద్రబాబు నాయుడు చేసింది ఏమీ లేదన్నారు. ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో ఓట్ల కోసం ఇంటి దగ్గరకు వచ్చినప్పుడు గత టీడీపీ పరిపాలనలో ఏమి చేశారో ప్రశ్నించండన్నారు. స్వార్థం కోసం ఓట్లు అడగడానికి వచ్చేవారికి జగనన్న ప్రభుత్వంలో చేసిన మేలును వివరించండన్నారు. నాయీ బ్రాహ్మణులకు జగనన్న చేదోడు, షేవింగ్ సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్ మరియు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గొప్ప సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగనన్నని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవటానికి అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం వీరాంజనేయులు మాట్లాడుతూ.. కుల వృత్తులను గుర్తించి సహాయ సహకారాలు అందిస్తూ వారికి తోడ్పాటు అందిస్తున్న జగనన్న మరో సారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఆయన సముచిత స్థానాన్ని కల్పించారని ప్రశంసిం చారు. నాయీ బ్రాహ్మణుల దీవెనలతో తనను గెలిపించా లని కోరారు. నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించినందుకు



జగనన్నకు, సహకరించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి, ఆలూరు సాంబశివారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్స్ ఎం.శ్రీనివాసులు, ప్రసాద్ మాట్లాడుతూ... గత టిడిపి ప్రభుత్వంలో నాయీ బ్రాహ్మణులను చంద్రబాబు నాయుడు పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. నాయీ బ్రాహ్మణులను గుర్తించి వారికి మంచి స్థానాన్ని కల్పించిన ఘనత జగనన్నకు దక్కుతుం దన్నారు. తమ సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ తోడుగా నిలిచిన సాంబశివారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకునేం దుకు నాయి బ్రాహ్మణులంతా ఒకటి కావాలన్నారు. నూతనంగా నియమించిన సమన్వయకర్త ఎం. వీరాంజనేయులును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం 110 మంది నాయీ బ్రాహ్మణులకు గుర్తింపు కార్డులు, సర్టిఫికెట్లను ఆలూరు సాంబ శివారెడ్డి, వీరాంజనేయులు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారులు, నాయీ బ్రాహ్మణులు ,సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అనధికారికంగా భూ పంపిణీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**– దళిత సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు ఏపీ ముత్యాలు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :రామగిరి మండలంలోని కొండలు,గుట్టల్లో భూపంపిణీ పేరిట అనాధికారికంగా భూములు పంపిణీ చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని దళిత సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు ఏపీ ముత్యాలు సత్యసాయి జిల్లా కలెక్టర్ ను సోమవారం ఆయన కోరారు. మండలంలో అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ ఎమ్మార్వో అక్రమాలకు తెరతీశారన్నారు. కొంతమంది రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై సాగులో లేక పోయినా ఉన్నట్లు రికార్డులు సృష్టించి ప్రభుత్వ భూమి కాజేసెందుకు కుట్ర చేస్తున్నార న్నారు. పంటలు సాగు చేస్తున్నట్లు రికార్డులు సృష్టించి వాటిని స్థానిక వైకాపా నాయకులకు కట్టబెట్టేలా ఎత్తుగడ వేశారన్నారు. మండల కేంద్రం చుట్టూ ఉన్న విలువైన ప్రభుత్వ భూమిలో సాగు పట్టాలు అందించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సుమారు 300 ఎకరాల సర్కారు భూమిని వైకాపా నాయకులకు దారాదత్తం చేసేందుకు డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని



ఆయన అన్నారు. రామగిరి రెవెన్యూ పరిధి, పోలేపల్లి పంచాయతి, గంతిమరి, కుంటిమాద్ది పంచాయతి, రామగిరి మం డలం మొత్తం రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా చూపు తున్నాయన్నారు. వాటిని ఏడాదిన్నర కిందట కొంతమంది వైకాపా నాయకుల పేరుతో ఆన్లైన్లో నమోదు చేశారన్నారు. సదరు నంబర్లను ఇప్పటి వరకు సబ్ డివిజన్ చేయలేదన్నారు. నిబంధనల మేరకు భూమిని నిజమైన లబ్దిదారులకు మాత్రమే సాగుపట్టాలు మంజూరు చేయాలంటే విధిగా గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల జాబితాపై అభ్యంతరాలు తీసుకోలేదన్నారు. సత్యసాయి జిల్లా కలెక్టర్ ఈ భూములపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి భూములు లేని నిరుపేద రైతు కూలీలకు కుటుంభానికి మూడు ఎకరాల చొప్పున భూ పంపిణీ చేపట్టాలని ఏపీ ముత్యాలు కోరారు.

# మోటార్లకు మీటర్లు.. రైతుకు ఉరే!

**– సర్పంచ్ నాగరాజు**

మడకశిర మేజర్ న్యూస్ : వ్యవసాయ ఉచిత విద్యుత్ ను నీరు గార్చేందుకు వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ మోటర్లకు మీటర్లు ఏర్పాటుచేస్తుందని కల్లుమరీ సర్పంచ్ నాగరాజు అన్నారు. మడకశిర మండలం కళ్ళుమరి గ్రామంలో రైతుల బోర్లకు మీటర్లను విద్యుత్ శాఖ వారు అమర్చుంటే అధికారులను కల్లుమరి సర్పంచ్ నాగరాజు , రైతులు అడ్డుకొన్నారు. ఈ సందర్భంలో సోమవారం పలువురు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. ఈ సందర్భం గా కల్లుమరి సర్పంచ్ నాగరాజు , రైతులు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ వ్యవసా యానికి ఉచిత విద్యుత్ ఇచ్చారని చెప్పారు. ఇప్పుడు జగన్మోహనరెడ్డి వ్యవసాయ మోటార్లకు మీటర్లు పె ట్టి రైతులకు కరెంటు షాక్ ఇస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ హార్స్‌పవర్ కు రూ.50 స్లాబ్ విధానం తీసుకురావటం ద్వారా మెట్ట రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగు పడిందన్నారు. ఒకవైపు పెట్టుబడి సాయం చేస్తూ మరోవైపు



రైతాంగానికి నష్టం చేసే నగదు బదిలీ పథకాన్ని తీసుకురావటం బాధాకరమని వారు పేర్కొన్నారు. మోటార్లకు మీటర్లు ఏర్పాటుచేసి రైతు ల మెడకు ఉరిబిగించే ప్రయత్నం చేస్తుందన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టి ఉచిత బోర్లు అనటం రైతుల మూతికి చిక్కం పెట్టడమే నన్నారు. . వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ బిల్లులు మూడు,నాలుగు రెట్లు పెంచి ప్రజలు, రైతు లపై రూ.15 వేల కోట్ల భారం మోపారని పేర్కొన్నారు. ఎన్నికల హామీలో రూ.3 వేల కోట్ల తో ధరల స్థిరీకరణ నిధి, రూ.4 వేల కోట్లతో పకృతి విపత్తు నిధి ఏర్పాటు ఏమైందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తీర్చిన దండు శీన

శింగనమల మేజర్ న్యూస్ : మండలం ఆనందరావుపేట గ్రామంలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అక్కడి గ్రామ ప్రజలు దండు శ్రీనివాసులు ని ఆశ్రయించగా వెంటనే స్పందించి నీటి ట్యాంకర్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆనందరావుపేట గ్రామ ప్రజలు మాట్లాడుతూ నీటి కష్టాలు తెలుసుకుని యాంకర్ ద్వారా నీటిని అందిస్తున్న శ్రీనివాసులు కి ధన్యవాదాలు తెలిపారు.



# ఎస్టియూ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**– జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా ఎన్ రమణారెడ్డి, ఎస్ రామాంజనేయులు**





అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్టియూ అనంతపురం జిల్లా నూతన కమిటీని ఆదివారం జరిగిన 77వ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఎందుకున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఆధ్వర్యం లో ఎస్‌టియు జిల్లా ఎన్నికలు ఏకగ్రీవం గా జరిగాయి. జిల్లా అధ్యక్షులుగా ఎన్ రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్ రామాంజనేయులు, ఆర్థిక కార్యదర్శిగా జి ప్రసాద్ ,రాష్ట్ర కౌన్సిలర్లుగా ఫణి భూషణ్ ,సూర్యుడు, చంద్రశేఖర్ ,సురేష్, కృష్ణమూర్తి ,కృష్ణమోహన్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎస్టియు జిల్లా కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యంగా జీవో నెంబర్ 117 , సిపిఎస్ ని రద్దు చేయాలని, పిఆర్సి వెంటనే ప్రకటించాలని, పురపాలక ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని ఎస్‌టియు ప్రభుత్వం, విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళుతుందని ఆయన తెలిపారు.

# అప్పుల బాధతో చేనేత కార్మికుడి ఆత్మహత్య



ధర్మవరం మేజర్ న్యూస్: అప్పుల బాధతో పట్టణంలోని కేతిరెడ్డి కాలనీకి చెదిఇన ఓ చేనేత కార్మికుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హిందూపురం రైల్వే హెడ్కానిస్టేబుల్ ఎర్రిస్వామి, స్థానికులు తెలిపిన వివరాల మేరకు...కేతిరెడ్డికాలనీకి చెందిన నీలూరి రామాంజి నేయులు (50) రెండు కూలిమగ్గాలు ఏర్పాటు చేసుకుని కుటుంబాన్ని పోషించుకునేవారు. ఈయనకు భార్య సరోజ మ్మ, ముగ్గురు కుమారులు కిరణ్కుమార్, పృథ్వీకుమార్, భవాని ప్రసాద్లు ఉన్నారు. వీరందరికి వివాహాలు అయ్యాయి. అయితే నేసిన చీరకు గిట్టుబాటు ధర లభించలేదు. ముడిసరుకుల కోసం, కుటుంబ అవసరాల కోసం రూ.3.50లక్ష దాకా అప్పులు చేశాడు. వీటిని ఎలా తీర్చాలా అంటూ తరచూ తీవ్ర మనోవేదనకు గురయ్యేవాడు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున కేతిరెడ్డికాలనీ సమీపంలో రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే కీమెన్ గమనించి హిందూపురం రైల్వే పోలీసులకు సమాచారం అందించాడు. హిందూపురం రైల్వే హెడ్కానిస్టేబుల్ ఎర్రిస్వామి సం ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# ఘనంగా రఘువీర జన్మదిన వేడుకలు

అగళి మేజర్ న్యూస్: అగళి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డికి చెం దిన వందలాది మంది అభిమాను లు కాంగ్రెస్ కార్యకర్తలు చేరుకొని ఘనంగా రఘువీరా రెడ్డి 67వ పుట్టినరోజు వేడుక లను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ లోకేష్, డీ బ్లాక్ అధ్యక్షుడు త్యాగరాజు లు కేకు ను కట్ చేసి అందరి



కీ స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా త్యాగరాజు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం రఘు వీరా అహర్నిశలు శ్రమించి హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం నుంచి అనంతపురం జిల్లా జీడిపల్లి రిజర్వాయర్ కు సాగునీరు తెచ్చిన ఘనత జిల్లాలో ఒక రఘువీరారెడ్డికే ఖ్యాతి దక్కుతుందన్నారు. మడకశిర ప్రాంత అభివృద్ధికి అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకొని రహదారుల నిర్మాణం, డిప్లమో అగ్రికల్చర్, హార్టికల్చర్ వెటర్నరీ ఇంజనీరింగ్ విశ్వవిద్యాల యాలు తీసుకువచ్చారన్నారు. ఏమిచ్చినా ఆయన రుణం రైతులైన మనం తీర్చుకోలేమని కరువుకు శాశ్వత పరిష్కారం వెతుకుతున్న అపర భగీరథుడు రఘువీరారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లోకేష్, డీ బ్లాక్ అధ్యక్షుడు త్యాగరాజ్, మాజీ సర్పంచ్ రాము, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, లక్ష్మీకాంత్, బి. టి వన్నెష్, గౌడప్ప, గోవిందప్ప, భీమరాజు, నరసప్ప, దేవరాజు చిక్కపయ్య,చిక్కన్న పాల్గొన్నారు.

# టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమాన్ని వాయిదా వేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:విద్యా సంవత్సరం చివరలో టీచ్ టూల్ పేరుతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు తలెత్తుతాయని, వాయిదా వేయాలని విద్యాశాఖ ఏడి కృష్ణయ్యకు ఏపీటీఎఫ్ నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమాలను 9 రోజులు పాటు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. శిక్షణలో ప్రధానోపాధ్యాయులు పాఠశాల సహాయకులు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొంటే విద్యార్థులకు, పదవ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ చేపట్టిన “అనంత సంకల్పం” కార్యక్రమానికి దూరమవుతారన్నారు.”అనంత సంకల్పం”పూర్తయిన వెంటనే ప్రీ ఫైనల్ పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడానికి ఆటంకం కలుగుతుందన్నారు. ప్ర ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి. నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్, నాయకులు పి. రవి కుమార్, శ్రీనివాసులు, రామ్మోహన్, రామాంజనేయులు, నస్రుల్లాహ్, ఇందదుల్లాహ్ తదిత రులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా రఘువీరా జన్మదిన వేడుకలు



మడకశిర మేజర్ న్యూస్ : సిడ్లబ్యుసి సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరా రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరిం చుకుని సోమవారం పట్టణంలోని రాజీవ్ గాంధీ కూడలిలో పార్టీ శ్రేణులు అట్టహాసంగా జరుపుకు న్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ రథసారథి, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధాకర్ నేతృత్వంలో కుటుంబ సభ్యుల వేడుకల పండుగ వాతావరణంలో జరుపుకు న్నారు. తొలుత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం రఘువీరా జన్మదిన వేడుకలకు సంబందించి కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపిస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ గంగలయ పాళ్యం ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీవీఎస్ షోరూం మంజునాథ్,గుడిబండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు, టౌన్ ప్రెసిడెంట్ బాబు ప్రసాద్, బజాజ్ షోరూం బాబు , మణురు బయప్ప రెడ్డి ,మణురు వెంకటేశ్, తదితరులు పాల్లో న్నారు. అనంతరం చెన్నప్ప కుమార్తె నాగరత్నమ్మ , ఆమి దాలగొంది గ్రామంలో ఉంటున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ రిజ్వాన్, వద్రపాళ్యం గ్రామానికి చెందిన జెసిబి రామకృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ రఘువీరా రెడ్డి మడకశిర పేరును గల్లీ నుండి ఢిల్లీ వరకు తీసుకెళ్లారని ఇలాంటి నాయకుడు మా ప్రాంతంలో జన్మించడం చాలా అదృష్టమని, ఇలాంటి నాయకుడు పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అలాంటి నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యంగా వుండాలని భగవంతుడు ప్రసాదించి రాష్ట్ర ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ఇవ్వాలని కోరారు .ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు ఈశ్వరప్ప, రాళ్లపల్లి వరదరాజు, బుదిపల్లి నాగభూషణ్, గుడిబండ శశిధర్,ఆవుల నాగరాజు, సిపి నాగరాజు, నీలకంఠాపురం శంకర్ రెడ్డి, రవీంద్రప్ప,ఇలియాజ్, సాయి సనాత్, ఆవుల రమేష్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పి,రామాంజనేయులు బొమ్మయ్య గారి శివ, కదిరి నరసింహప్ప, తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు ఇవ్వకుండా వేధిస్తున్న సేవా సుప్రీమ్ ఏజెన్సీని రద్దు చేయాలి

## – అనంత కలెక్టరేట్ ఎదుట ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆమరణ దీక్ష



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : డా.బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు, స్వీపర్లకు నెలనెలా వేతనాలు సక్రమంగా చెల్లించకుండా, సెలవులు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయిస్తున్న సేవా సుప్రీం ఏజెన్సీని రద్దుచేసి, వర్కర్లందరినీ ఆప్కాస్ లోకి చేర్చాలని దళిత సంఘాలు, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ విద్యార్థి ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం కలెక్టరేట్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షలో ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యం శాంతకుమార్ , జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ ,జిల్లా ప్రధానకర్యదర్శి శ్రీ మురళీకృష్ణ కూర్చున్నారు. ముఖ్యఅతిథులుగా విద్యార్థి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మధు ప్రసద్ , మాదిగ మహా శక్తి రాష్ట్ర అధ్యక్షులు కే పి నారాయణస్వామి మాట్లాడుతూ జిల్లాలో అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సీట్లు తక్కువ... విద్యార్థులు ఎక్కువగా ఉండడంతో దళిత విద్యార్థులు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని ములకలేడు, తాడిపత్రిలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు చేసినప్పటి జిల్లా అధికారులు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ రెగ్యులర్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభత్వం 23 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉంటే కేవలం 6,100 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం దారుణమన్నారు. నాలుగున్నర ఏళ్లుగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం నిరుద్యోగులు ఎంత ఆశతో ఎదురు చూస్తే ప్రభుత్వం వారి ఆశలను అడియాశలు చేసిందని విమర్శించారు. కేజీబీవీ లలో పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జయరామ్, కులయప్ప, నాగేంద్ర,వెంకటేష్ , రామంజి, వర్కర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమాన్ని వాయిదా వేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్నాయని, ఈ సమయంలో టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయులకు నిర్వహించాలని చూడటం సరైనది కాదని, వాయిదా వేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఎన్ రమణా రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజినేయులు , రాష్ట్ర కౌన్సిలర్స్ శివయ్య ఆచారి, సూర్యుడు, చంద్రశేఖర్, ఫణి భూష, ఎ ఎస్ ఎన్ గౌడ్, కృష్ణమోహన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం విద్య అకాడమిక్ క్యాలెండర్ మేరకు నిర్మాణాత్మక పరీక్షలు నాలుగు సంబంధించి సిలబస్ పూర్తి చేయడం, విద్యార్థులను సంసిద్ధం చేయడం, ఒకవైపు 10వ తరగతి 40 రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం, ఇంకోవైపు వివిధ రకాల ఆన్లైన్ యాప్ లతో, రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు తమ బోధన వైపు నిమగ్నమై ఉన్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమం పేరుతో తొమ్మిది రోజులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయు లకు, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు షెడ్యూల్ విడుదల చేయడంతో , సిలబస్ పూర్తి చేయడంలో, విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. తక్షణమే అధికారులు టీచ్ టూల్ శిక్షణను వాయిదా వేయాలని కోరారు.

# నగరంలో మునిసిపాలిటీ నీటి కొరత త్వరగా పరిష్కారం చూపాలి..

అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్: అనంతపురం నగరంలో గత వారం రోజులుగా మునిసిపాలిటీ నీరు లేక ఇబ్బంది పడుతున్నారని త్వరగతి పరిష్కారం చూపాలని బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ సందిరెడ్డి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి మున్సిపాలిటీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో గత వారం రోజులుగా మున్సిపాలిటీ నీరు రాక ఇబ్బంది పడుతున్న వారి సమస్యలు స్థానిక ప్రజాప్రతినిధులకు పట్టవా.. ?? స్థానిక మేయర్ డిప్యూటీ మేయర్ నగరంలో ప్రజలు ఇబ్బంది పడుతున్న గత వారం రోజులుగా వారు ఏ ఒక్కచోట కూడా కనపడకుండా ప్రజా సమస్యలు పట్టించుకోకుండా చూస్తూ ఉండడం ఆశ్చర్యకరం, నగరంలో మోటర్లు ఇబ్బంది వచ్చాయి అని అధికారులు చెబుతున్నారు మరి అలాంటి సమయంలో మున్సిపాలిటీ ట్రాక్టర్ల ద్వారా వాటర్ సరఫరా చేయాలని ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణమే ప్రత్యామ్నాయం చూపాలని వారు అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి అనంతపురం అసెంబ్లీ కరీంనగర్ గొంది అశోక్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రశేఖర్ ,జిల్లా ఉపాధ్యక్షులు పెద్దన్న, జిల్లా కార్యాలయం కార్యదర్శి నాగరాజు, మేఘనాథ్, గౌతమ్ లక్ష్మణ్, ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 'ఉపాధ్యాయ' సంపాదకులుగా నరేష్ కుమార్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) అధికార మాసపత్రిక 'ఉపాధ్యాయ' సంపాదకులుగా అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయులు కే నరేష్ కుమార్ ఎంపికయ్యారు. గత 75 సంవత్సరాలుగా నిరంతరాయంగా విద్య, ఉపాధ్యాయ, వైజ్ఞానిక, సామాజిక రంగ విషయాలపై వ్యాసాలను ప్రచురిస్తూ ఇటీవలే ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు జరుపుకున్న ప్రతిష్టాత్మక ఉపాధ్యాయ పత్రిక సంపాదకులుగా నరేష్ కుమార్ ఎంపిక కావడం పట్ల జిల్లాలోని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ఓటర్ల జాబితాలో అవకతవకలు..

## – బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : సిపిఐ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యానికి ప్రాణ ధారమైన ఓటర్ల జాబితా తయారీలో పెద్ద ఎత్తున అవకతవ కలు ఉన్నాయని, వీటిని సరిదిద్దాలని, ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని సోమవారం సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల నేప థ్యంలో ఎన్నికల కమి షన్ ఆదేశాల మేరకు చేపట్టిన నూతన ఓట ర్ల నమోదు, శాశ్వత వలస వెళ్లిన, మర ణించిన వారి పేర్ల తొల గింపు, డబుల్ ఎంట్రీల తొలగింపు చేపట్టా లని ఆదేశించినా ఈ ప్రక్రియ ప్రారంభం నుం డి క్షేత్రస్థాయి సిబ్బంది చూపుతున్న నిర్లక్ష్యంపై పెద్ద ఎత్తున ఫిర్యా దులు అందుతున్న సంబంధిత అధికా రులు స్పందించ కపోవడం తగు చర్యలు తీసుకో లే దన్నారు. నేటికీ ఓటర్ల జాబితాలో చనిపోయిన, శాశ్వతంగా వలస పోయిన వారి పేర్లు ఓటర్ల జాబితాలో అలాగే ఉన్నాయని, డబుల్ ఎంట్రీ లపై ఫిర్యాదు చేసిన వాటిని తొలగించలేదని తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. వాటితోపాటు ఒకే కుటుంబంలోని వ్యక్తుల ఓటర్లు వరుస క్రమంలో లేకపోవడం తో ఓటర్లు ఇబ్బందు లు పడాల్సి వస్తుం దన్నారు. నూతన ఓటర్లుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు సక్రమంగా నమోదు చేయలేదన్నారు. జరిగి న అవకతవకలు గుర్తిం చి అనర్హులైన వారి పేర్లు తొలగించాలని, నూతన ఓటర్లుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకున్న వారి అందరికీ ఓటర్ల జాబితాలో చేర్చాల న్నారు. విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిం చిన క్షేత్రస్థాయి సిబ్బం దిపై చర్యలు తీసుకో వాలని కోరారు. అర్హులైన అందరికీ ఓటర్లుగా నమోదు చేసి, అనర్హులను జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని మండల తహసిల్దార్ సరస్వతీకి వినతిపత్రం అంద జేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ నాయ కులు తిప్పయ్య, కృష్ణయ్య, రామకృష్ణ, చెన్నప్ప అమర్నాథ్ చౌదరి, లింగప్ప పాల్గొన్నారు.

# ఉచితంగా పండ్ల మొక్కలు పంపిణీ

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని రెడ్స్ సంస్థ కార్యా లయ ఆవరణములో రైతులకు పండ్ల మొక్కలు ఉచితంగా పంపిణీ కార్యక్రమం చేశారు. ముఖ్య అతిథిగా సే ట్రి సంస్థ జిల్లా మేనేజర్ మనోహర్, రెడ్స్ డైరెక్టర్ భానూజ పాల్గొన్నారు. భాను జా మాట్లాడుతూ సే ట్రీ సంస్థ వారి సహ కారం తో సత్యసాయి జిల్లాలో పచ్చ ధనం పెంచేందుకు, రైతుల ఆదాయం పెంచేందుకు గాను రెడ్స్ సంస్థ రైతు లకు అవగాహన కల్పించి మోడల్ బ్లాక్స్ గా మొక్కలు నాటిస్తు న్నామన్నారు.మనోహర్ మాట్లాడుతూ సే ట్రీ సంస్థ సత్యసాయి జిల్లాలో రైతులకు రెడ్స్ సంస్థ ఆధ్వర్యం లో పల్లమొక్కల పెంపకం కార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నదన్నారు. రైతులు ఒకే రకం పంటలు పెట్టడం వల్ల దిగుబడి తగ్గి నష్ట పోతున్నారు. అందు వల్ల మామిడి జామ నేరేడు, దానిమ్మ , అం జూర, కొబ్బరి, మహాగని మొక్కలను ఉచ్చితంగా ఇచ్చి మోడల్ బ్లాక్ గా చేస్తు న్నామని తెలిపారు . తక్కువ సమయ ములో కొన్ని పంటలు చేతికి అందుతాయని, రైతు నష్ట పోకుండా ఉంటాడన్నారు. ఈ కార్యక్రమంలో సే ట్రీ నుండి పీరు సాబ్, రెడ్స్ కోర్దినేటర్ ఎల్లప్ప,సిబ్బంది బాబ్జాన్, రవీంద్ర రైతులు పాల్గొన్నారు. 3500 మొక్కలను రైతులకు పంపిణీ చేశారు.



# సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ జగనన్న

## – వైయస్సార్ పార్టీ సమన్వయకర్త వీరాంజనేయులు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దక్కుతుందని, సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ జగనన్నని శింగనమల వైయస్ ఆర్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు అన్నారు. బుక్కరాయసముద్రం మండల పరిధిలోని వెంకటాపురం, దయ్యాలకుంటపల్లి, రేకులకుంట, వడియంపేట, పొడరాళ్ల, బి. కొత్తపల్లి, గ్రామాల ఎస్సీ కాలనీలలో ఎస్సీ, ఎస్టీ నాయకులతో కలిసి రెండవ రోజు పర్యటించారు.వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని పలకరిస్తూ తనను దీవించాలని కోరారు. నవరత్నాల అమలుతో పేదల కుటుంబాల్లో ఆనందం నిండిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో నూరు శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్నే అని అన్నారు. జగనన్న నుంచి పేదలను ఎవరూ విడదీయలేరని చెప్పారు. ఈ ఐదేళ్లలో అన్ని వర్గాల పేద ప్రజలకు జగనన్న మేలు చేయడం వల్లనే తిరిగి ఆయనను రాష్ట్ర ప్రజలు సీఎం చేసుకోవటానికి సిద్ధమవుతున్నారన్నారు. ఒక నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనను గుర్తించి గొప్ప అవకాశాన్ని ఇచ్చిన జగనన్నకి రుణపడి ఉంటానన్నారు. మీ అందరి చల్లని దీవెనలతో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి నీలం భాస్కర్,ఎస్సీ, ఎస్టీ లక్ష్మీనారాయణ,మండల కన్వీనర్ అంకె నరేష్, పోదారాళ్ల ఎర్రిస్వామి, కాటమయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల హర్షనీయం : వైఎస్ఆర్ టిఎఫ్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :రాష్ట్రంలోని 6,100 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ను ముఖ్యమంత్రి వై. యస్ .జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారంవిడుదల చేయడంపై ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె. ఓబులపతి హర్షం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి వై. యస్ .జగన్ మోహన్ రెడ్డికి , విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కి ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఓబులపతి మాట్లాడుతూ డిఎస్సీ ద్వారా మొత్తం 6100 ఉపాధ్యాయులు పోస్టులు భర్తీ చేస్తారని, ఇందులో2280 ఎస్జిటిలు, స్కూలు అసిస్టెంట్స్ 2299 , 1264- టిజిటిలు, 215 - పిజిటిలు, ప్రిన్సిపల్స్ 42 పోస్టులు భర్తీ చేస్తారని తెలిపారు. అభ్యర్థులు నేటి నుంచి ఫిబ్రవరి 21 వరకూ ఫీజు చెల్లించవచ్చు అని ఫిబ్రవరి 22 వరకూ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. నిరుద్యోగ ఉపాధ్యాయులు అందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో ఓబుళపతి తెలిపారు.

# నూతన ఎంపీడీవోను కలిసిన మండల వైసీపీ నాయకులు



లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎంపీడీఓ భాధ్యతలు స్వీకరించిన వాసుదేవ గుప్తా ని సోమవారం నాడు లేపాక్షి మండల వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ కు పూలమాలలు శాలువాల తో ఘనంగా సన్మానించారు. ఎంపీడీ వో మాట్లాడుతూ లేపాక్షి మండలములో ఉన్న ప్రజాప్రతినిధులు, ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా అంజన రెడ్డి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్టి పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని మా వంతు పూర్తి సహాయ సహకారాలు ఎల్లవేళలా మీకు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ మంజునాథ్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రమేష్ రెడ్డి, వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు కొండూరు రామక్రిష్ణ రెడ్డి,ఈడిగ శ్రీనివాసులు, మైదుగోళం మంజునాథ్, మురళి రెడ్డి, పవన్, జనార్దన్, నాయనపల్లి తిప్పన్న, రామాంజనేయులు, అనిల్ పాల్గొన్నారు.

# టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమం సబబు కాదు

## – గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేగవత్ రవీంద్రనాథ్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం అవుతున్న



సమయంలో ప్రభుత్వం టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమాన్ని తొమ్మిది రోజులపాటు ఏర్పాటు చేయడం సబబు కాదని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ప్రారంభానికి నెల వ్యవధి కూడా లేదని, ఈ సమయంలో సబ్జెక్ట్ టీచర్లను శిక్షణా కార్యక్ర మానికి వెళ్లాలని హుకుం జారీ చేయడం సబబు కాదన్నారు. పదవ తరగతి విద్యార్థుల సన్న ద్ధం దృష్టిలో ఉంచుకొని సబ్జెక్టు టీచర్లను శిక్షణకు వేయకుండా చూడాలని ఆయన కోరారు.

# బిజెపి, వైసిపి ప్రభుత్వాలను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తాం

## – చంద్రబాబును జైలుకు పంపించడంలో బీజేపీ ముఖ్య పాత్ర – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి దేశాన్ని, రాష్ట్రాన్ని దివాలా తీయించిన కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలను ఓడించడమే లక్ష్యంగా కలిసి వచ్చే పార్టీలతో పని చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆయన అనంతపురం సత్య సాయి జిల్లాల కార్యదర్శులు జాఫర్, వేమయ్య యాదవ్ లతో కలసి విలేకర్ల సమావేశం ఎర్పాటు చేశారు. ఈ సంధర్బంగా రామక్రిష్ణ మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేసి ప్రతిపక్ష పార్టీలతో బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడంలో ప్రధాని నరేంద్ర మోదీ సిద్ధహస్తుడని విమర్శించారు.370 సీట్లు తామే గెలుస్తామని ఎన్డీయే కూటమి 4 వందల సీట్లకు పైగా విజయం సాధిస్తుందని మోదీ దేశమంతా ప్రచారం చేసుకుంటున్నాడని అదే పంథాలో సిఎం జగన్ వైనాట్ 175 అంటూ కాపీ కొడుతున్నాడని ఎద్దేవా చేశారు.ప్రస్తుతం ఓటమి భయంతోనే సిఎం జగన్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు,ఎంపీలను వారి వారి నియోజకవర్గాల నుండి బదిలీలు చేయడం అభ్యర్థులను మార్చడం డబ్బున్న వారిని పార్టీలోకి చేర్చుకోవడం జరుగు తోందని ఘాటుగా విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీజేపీ లో కలవకూడదని ఆపార్టీ నాయకులే 90 శాతం మంది చెబుతున్నారని ఆపార్టీలో చేరినంత మాత్రాన రాష్ట్రానికి ఎలాంటి మేలు జరగదని ఏకరువు పెడుతున్నారన్నారు. చంద్ర బాబును 53 రోజులు జైల్లో పెట్టించిన ఘటనలో బీజేపీ ముఖ్య పాత్ర పోషించిందని టీడీపి వారే చెబుతున్నారన్నారు.కోర్టులో చంద్ర బాబుకు అనుకూలంగా 71ఏ



కేసులో తీర్పు రాకుండా అడ్డుపడింది బీజేపీ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఢిల్లీ లిక్కర్ మాఫియాలో వంద కోట్ల స్కాం జరిగిందనీ సాక్షాత్తు ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోడియాను జైల్లో పెట్టి వేలకోట్ల కుంభకోణంలో ముద్దాయిగా,10 ఏళ్లు బెయిల్ పై ఉన్న జగన్ మోహన్ రెడ్డిని ఎందుకు జైలుకు పంపడం లేదని సూటిగా ప్రశ్నించారు. ఇలాంటి బీజేపీ బ్లాక్ మెయిల్ రాజకీయాలను ఎదుర్కొనే క్రమంలో ఈ నెల 20 న విజయవాడ నగరంలో సిపిఐ, సిపిఎం రెండు ఉబయ కమ్యునిస్టు పార్టీలు సదస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని లౌకిక రాజకీయ పార్టీలు, ప్రజా తంత్ర శక్తులు కలసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 40 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, కనీసం ప్రభుత్వం 23 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని బాధిత యువకుల ఆగ్రహానికి గురి కాకుండా సిఎం జగన్ మారాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు రాజా రెడ్డి, రామక్రిష్ణ,కేశవ రెడ్డి,నారాయణ స్వామి,రమణ,సంతోష్ కుమార్, కుల్లాయ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో రామ మందిరం నిర్మించినందుకు ధన్యవాదాలు

## – ప్రధానమంత్రికి ధన్యవాదాల తీర్మానం పంపిన ప్రజాప్రతినిధులు



హిందూపురం మేజర్ న్యూస్:- భారతీయ ధార్మిక సాంస్కృతిక ప్రతీక అయోధ్యలో రామమందిరం నిర్మాణం జరిగిన శుభ సందర్భముగా ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రజా ప్రతినిధులు, ప్రభావిత వ్యక్తుల ద్వారా ధన్యవాదాల తీర్మానం పంపడం జరిగింది.ఆయొద్య రామ మందిర ధన్యవాద తీర్మానం ప్రజాప్రతినిధుల జిల్లా కన్వీనర్ చంద్ర శేకర్ రెడ్డి ప్రభావిత వ్యక్తుల జిల్లా కన్వీనర్, హిందుపురం పట్టణ బిజెపి అధ్యక్షులు కరణం నాగేష్ బాబు ఆధ్వర్యంలో సోమవారం నాడు మాజి మునిసిపల్ చైర్మెన్ విద్యాసాగర్ , మునిసిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ ,11వార్డ్ కౌంసిలర్ అంజలి, లేపాక్షి మండలం బిసలమనేపల్లి పంచాయతి 9వ వార్డు మెంబర్ శంకర్ లతో ధన్యవాద తీర్మానంను తీసుకొని ప్రధాని కార్యాలయానికి పంపడం జరిగింది.ఈ కార్యక్రమంలొ అసెంబ్లి కో కన్వీనర్ వెంకట శివప్ప, లేపాక్షి మండల అధ్యక్షులు నరసింహ మూర్తి, హిందూపురం రూరల్ అధ్యక్షులు చక్రపాణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణను సన్మానించిన ఎస్టియూ జిల్లా నూతన కమిటి సభ్యులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్ టి యు అనంతపురం జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులు ఏన్ రమణారెడ్డి, ఎస్ రామాంజనేయులు సోమవారం నగరంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణను పుష్పగుచ్చాలు అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై ఎస్ టి యు చేపట్టే పోరాటాలకు సహకారం, మద్దతు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణను కోరారు.



# ప్రతి మహిళ లక్షాధికారి కావడమే జగనన్న లక్ష్యం

## – నేడు ఆసరా చెక్కుల పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే దుద్దుకుంట



అమడగూరు, మేజర్ న్యూస్ : ప్రతి మహిళ లక్షా ధికారి కావడ మే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని పుట్టపర్తి శాసనసభ్య లు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగ'మేజర్ న్యూస్' తో ఎమ్మెల్యే మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళల సంక్షే మం కోసం అనేక సంక్షే మ పథకాలు ప్రవేశపె ట్టి ప్రతి మహిళకు ఓ అన్నగా, ఓ చెల్లిగా, ఓ తోబుట్టువు గా అండగా జగనన్న నిలి చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, బంగారు రుణాలు మాఫీ చేస్తార ని మాయమాటలు చెప్పి మహిళల కు తీవ్రంగా ఏం చేశారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చంద్రబా బుపై విరుచుకు పడ్డారు. అయితే ముఖ్యమంత్రి జగనన్న.. చంద్రబాబు చేసిన డ్వాక్రా మహిళలు మో సాన్ని గుర్తించి డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు డ్వా క్రా రుణాలను మాఫీ చేసి ప్రతి అక్క, ప్రతి చెల్లి ముఖాల్లో సంతోషం నింపారని ఎమ్మెల్యే తెలిపారు. అందులో భాగంగా నేడు మంగళవారం పుట్టపర్తి నియోజక వర్గం లో డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు రుణ మాఫీ చెక్కులను అందజేయన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన ఏ.ఆర్ నూతన అదనపు ఎస్పీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ను ఏ.ఆర్ విభాగం నూతన అదనపు ఎస్పీ ఎస్ లక్ష్మినారాయణరెడ్డి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకు మునుపు జిల్లా ఏ.ఆర్ అదనపు ఎస్పీగా తన ఛేంబర్లో ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీని కలిశారు. 1992 బ్యాచ్ నకు చెందిన ఈయన వివిధ హెూదాలలో అనంతపురం, చిత్తూరు, కర్నూలు, తిరుపతి జిల్లాలలో కూడా పని చేశారు. అనంతరం జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, జాఫర్ (రాష్ట్ర సభ్యులు), సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్ మరియు మసూద్ లు ఏ.ఆర్ అదనపు ఎస్పీనీ కలిసి పుష్పగుచ్చం అందజేశారు.



# బాలికల గురుకులంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

### టీఎన్ఎస్ఎఫ్ నాయకుల డిమాండ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకులంలో గత 20రోజులుగా తాగునీటి సమస్య విద్యార్థిని లను వేధిస్తుందని, అదేవిధంగా, పారిశుద్ధ్యం లోపించి వారు జ్వరాలతో బాధపడుతున్నారని, తక్షణమే బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ప్యారం భరత్, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి బిఎం. సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం సంబంధిత వినతి పత్రాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణకు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులంలో 600మందికి పైగా విద్యార్థినీలు ఉన్నారని, వారికి గుక్కెడు తాగునీరు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కనీసం ఇతరత్రా అవసరాలకు నీరు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో వారు పడుతున్న బాధలు వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి వసతి లేక బాలికలు మూడు రోజులు గడిచినా స్నానాలు చేయడం లేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆరు మంది విద్యార్థులు టైఫాయిడ్ జ్వరం సోకి అనారోగ్యంతో బాధపడుతున్నారని చెప్పారు. గురుకులంలో ఆర్వో వాటర్ ప్లాంట్ పనిచేయక రెండు నెలలు గడచినా గురుకులం నిర్వాహకులు కనీసం మరమ్మత్తులకు నోచుకోలేదని విమర్శించారు. పరీక్షల సమయంలో అనేక సమస్యలు విద్యార్థినిలను వేధిస్తున్నాయని, తక్షణమే వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు అధికారులను కోరారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ పై దృష్టి సారించాలి

### మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి డిమాండ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గత మూడు దశాబ్దాల కాలంగా ఎస్సీ వర్గీకరణ ను డిమాండ్ చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తమ వంతు పోరాటం చేస్తున్నా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని, తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలకు కృషి చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రాజు, పార్లమెంట్ అధ్యక్షులు రాయంపల్లి వెంకటేశులు కోరారు. సోమవారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్ నాయకులు విలేకరులతో మాట్లాడారు. కొన్నేళ్ల కాలంగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అలుపెరుగని పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. వర్గీకరణ డిమాండ్ చేస్తూ రాష్ట్ర నాయకులు ఆర్జే ప్రకాష్ మాదిగ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పూర్తిస్థాయి బాధ్యతలు రాష్ట్రాలకు అప్పగించిందని, దీంతో ఏపీలో ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని నాయకులు కోరారు. రాష్ట్ర శాసనసభల్లో, పార్లమెంట్ ఉభయసభల్లో వర్గీకరణ పై తక్షణ చర్చలు జరిపి సంబంధిత బిల్లును ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్సీ మాదిగలంతా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై దశల వారి ఉద్యమాలకు కార్యాచరణ సిద్ధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉరవకొండ తాలూకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప, తాలూకా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎం. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను దీవించిన బండి కిష్టప్ప

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** సోమవారం రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి క్రిష్టప్ప నూతన వధూవరులను ఆశీర్వదించారు. సేవా సమితి న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, మిత్రుడు చిరు వ్యాపారి భీమరాజులతో కలిసి బండి క్రిష్టప్ప వేడుకల్లో పాల్గొన్నారు. బళ్లారి నగరంలోని ఎంఆర్ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బొమ్మనహాళ్ మండలం విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ సయ్యద్ సాబ్ దంపతుల వారి వివాహ ఆహ్వానం మేరకు పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు అఫ్రీన్ భాను, నవీదుల్లహ షేక్ లను ఆశీర్వదించారు. ఈ నేపథ్యంలో ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ దాంపత్య జీవితంలో చివరిదాకా ఎలాంటి కలహాలు చోటు చేసుకోకుండా అన్యోన్యంగా సాగాలని నూతన దంపతులకు సూచించారు. మీ దాంపత్య జీవితం మీ ముందు తరాల వారికి ఆదర్శం కావాలని నూతన దంపతులను దీవించి వారికి బహుమతితోపాటు వధువుకు రూ.2100లు బహుమతిగా అందజేశారు.








# బెలుగుప్పలో సాధారణ సర్వసభ్య సమావేశం

### మండల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

### మండల సమావేశంనకు రాని అధికారులపై చర్యలు తీసుకుంటాం - ఎంపీపీ పెద్దన్న

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఎంపీపీల జిల్లా సంఘం అధ్యక్షులు ఎంపీపీ పెద్దన్న పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు సోమవారం ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారుజ. ఈ సందర్భంగా ఎంపీపీ పెద్దన్న మాట్లాడుతూ గ్రామ ప్రజలు సమస్యలపై మండలానికి వచ్చి అధికారులు చుట్టూ తిరిగి సమస్యలను పరిష్కరించుకోవడానికి ఇబ్బందులు పడుతున్న సమయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి గ్రామాలలో గ్రామ సచివాలయం ఏర్పాటు చేసి గ్రామ ప్రజల సమస్యలు గ్రామాల్లోని తీర్చేందుకు సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టిన వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి అని, రబీలో సాగుచేసిన పప్పు శనగ వర్షాభావం వల్ల పూర్తిగా దిగుబడి రాకపోవడంతో రైతులు నష్టాలు రావడంతో దీన్ని దృష్టిలో ఉంచుకొని పంట నష్ట పరిహారం అందించేందుకు ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి మండలాన్ని(రబీ కాలానికి) కరువు మండలం గా ప్రకటించారని తెలిపారు. ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలనుప్రవేశపెట్టి ఆదుకున్న మహనీయుడని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ సందర్భంగా ఏవో పృథ్వి సాగర్ మాట్లాడుతూ రబీ సీజన్లో మండల వ్యాప్తంగా పప్పు శనగ సాగు చేసిన 3611 ఎకరాలు రైతులు ఈ కేవైసీ చేయించుకున్నారు. దాదాపు 94% పూర్తయింది మిగిలిన 6%(198) మంది రైతులు ఈనెల 15 చివరి తేదీ కావున మిగిలిన రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలని, ఈ కేవైసీ చేయించుకుంటే ప్రభుత్వం అందించే ఇన్పుట్ సబ్సిడీ, ప్రభుత్వ అందించే సబ్సిడీలు అందుతాయి అన్నారు. ఎడిసిసి బ్యాంకు వారు త్వరలోనే పప్పు సెనగలను కూడా కొనుగోలు చేస్తారన్నారు. డాక్టర్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుంచి పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించలేదని మార్చి మూడో తేదీన నిర్వహించే పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కింద స్వచ్ఛమైన నీరు అందించే కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో 30 బోర్లు వేయించడం జరిగిందని బోర్లకు పంపుసెట్లు ఏర్పాటు చేసే ప్రక్రియ మొదలవుతుందన్న అన్నారు. గంగవరం ఎంపీటీసీ ప్రసాద్ మాట్లాడుతూ తనకున్న పొలంలో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి అరటి సాగు చేస్తే దళారులు వల్ల తక్కువ రేటుకే తీసుకుని రైతులు మోసం చేస్తున్నారని వాపోయారు కావున ప్రభుత్వమే మధ్యవర్తులు లేకుండా రైతులతో అరటి కొనుగోలు చేయాలని ఉద్యాన శాఖ అధికారులకు తెలపడం జరిగింది ఏ శాఖకు చెందిన అధికారులు ఆ శాఖకు సంబంధించిన వివరాలను సమావేశంలో వివరించడం జరిగింది. సమావేశానికి రాని అధికారులకు షోకేస్ నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవో సుబ్బరాజుకు, ఎంపీపీ పెద్దన్న తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న తహసిల్దార్ హరినాథ్ రావు, ఎంపీడీవో సుబ్బరాజు, వైస్ ఎంపీపీ పుష్పావతి, రాష్ట్ర వాల్మీకి కార్యదర్శి రామాంజనేయులు, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, ఈఓఆర్డి మాధవరెడ్డి, సిరి కల్చర్ అధికారి ఫిరోజ్ భాష, ఉద్యానవన శాఖ కృష్ణా తేజ, పి ఆర్ హౌసింగ్ ఏఈలు సుధాకర్, శివారెడ్డి ఏపిఎం ఆంజనేయులు, ఏపీవో భాగ్యలక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ధ్యేయం

### - రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతాపరెడ్డి

**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రతి రైతు పోరాడాలని రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతాప్ రెడ్డి రైతులకు సూచించారు. మండల పరిధిలోని కల్యం గ్రామం నందు గ్రామ సర్పంచ్ యు పుష్పావతి భర్త యు.నాగరాజు, ఎంపీటీసీ సురేష్ ల సహకారంతో రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రైతులు మాట్లాడుతూ కల్యం గ్రామ చెరువు నిండాలంటే ముందుగా పైనున్న మల్లాపురం చెరువు నిండాలని అనంతరం అక్కడి నుండి నీరు వంకలు, పిల్ల కాలువల ద్వారా కల్యం చెరువుకు నీరు చేరుతాయని తెలిపారు. కల్యం చెరువులో నీరు నిండితే గ్రామంలోని పాత బోర్లు కూడా రీఛార్జ్ అయ్యి పంటలు బాగా పండించుకోవచ్చు అని తెలిపారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా చెరువులోకి నీరు రాకపోవడం వల్ల వర్షాధార పంటలపై ఆధారపడి జీవిస్తున్నామని తెలిపారు. వర్షాలు కూడా సక్రమంగా రాకపోవడంతో పంటలు వేసేందుకు పెట్టిన పెట్టుబడులు, విత్తనాలు, ఎరువులు, రసాయనిక మందుల కోసం ఇతరులతో తెచ్చిన అప్పులు ఏ విధంగా తీర్చాలో తెలియక ఆవేదన చెందుతున్నామన్నారు. గతంలో ప్రజాప్రతినిధులు బిటిపి నుండి పైప్ లైన్ల ద్వారా కల్యం చెరువుకు నీటిని అందిస్తామని చెప్పినప్పటికీ ఇంతవరకు అది కార్యరూపం దాల్చలేదన్నారు.



గ్రామంలో సగానికి పైగా రైతులు వ్యవసాయం చేసి అప్పులపాలు కావడంతో చేసిన అప్పులు తీర్చేందుకు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లారని రైతులు వాపోయారు. అనంతరం రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు గౌని ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామంలో వలసలు ఆగాలన్న, రైతులు సమృద్ధిగా పంటలు పండించుకోవాలన్నా గ్రామానికి సాగునీరు వచ్చేలా చేసుకోవడమే మార్గమని తెలిపారు. అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులంతా సంఘటితంగా పోరాడి ప్రతి ఎకరాకు సాగునీటిని సాధించుకోవాలన్నారు. ఈ సాగునీటి సాధన కోసం రైతులంతా సంఘటితం కావడం కోసం తాను రాయదుర్గం రైతు రక్షణ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలియజేయడంతో కల్యం గ్రామ రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారన్నారు. ప్రతి రైతు సాగునీటి సాధన కోసం పోరాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళ్లెం సర్పంచ్ పుష్పావతి, భర్త యు నాగరాజు, ఎంపీటీసీ సురేష్, వైసీపీ లోకేష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండలం పరిధిలోని బుచ్చయ్య గారి పల్లి సచివాలయం జానకంపల్లి గ్రామంలో సోమవారం ఎస్సై సురేష్ బాబు స్థానిక ప్రజలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ బాబు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ప్రశాంతమైన జీవితం జీవించాలని ప్రజలకు తెలియజేశారు అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు బారిన పడకుండా ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించి సురక్షితంగా ప్రయాణం కొనసాగించాలని క్షణంలో జరిగే పొరపాటు కుటుంబాలను నాశనం చేస్తుందని గ్రామ ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమణ పోలీస్ సిబ్బందితోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అట్టహాసంగా 'అనంత బాలోత్సవాలు-4' ప్రారంభం

**- సందడి చేసిన పిల్లలు..ఆకట్టుకున్న ప్రదర్శనలు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంత బాలోత్సవం-4 పిల్లల పండుగ అనంతపురం నగరంలో సోమవారం ప్రారంభమైంది. ఆర్ట్స్ కళాశాల ఎగ్జిబిషన్ మైదానంలో భారతరత్న, మాజీ ప్రధాని పివి.నరసింహారావు ప్రాంగణంలో ఆరు స్టేజ్‌ల్లో కల్చరల్ ఈవెంట్స్‌లో చిన్నారులు వారి ప్రదర్శనలు నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాలలో అకడమిక్ విభాగంలో వ్యాసరచన, వకృత్వం తదితర పోటీలు జరిగాయి. మొదటి రోజు పిల్లలు ఆటపాటలతో చిందులేయడమే కాకుండా, తమ విజ్ఞానాన్ని ప్రదర్శించే పోటీల్లో పాల్గొన్నారు. రంగురంగుల దుస్తులతో విద్యార్థులు విచిత్ర వేషధారణ కన్పించారు. జానపద పాటలు పాడారు. అల్లూరు సీతారామరాజు, రాణి రుద్రమదేవి, భగత్‌సింగ్, సుభాష్‌చంద్రబోస్ తది తర వేషధారణతో నటనా ప్రావీణ్యాన్ని ప్రదర్శించారు. బాలోత్సవంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వందకుపైగా పాఠశాలల నుంచి విద్యార్థులు 2000 మంది వరకు పాల్గొన్నారు. రెండు విభాగాల్లో ఆకడమిక్, కల్చరల్ పోటీల్లో పిల్లలు పాల్గొన్నారు. బాలోత్సవ కమిటీ ఛైర్మన్ షమీమ్ షఫీఉల్లా, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాల్యం చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్, బాలోత్సవ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యుడు రామరాజు, అనంత బాలోత్సవ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి వి.సావిత్రి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి జిలాన్, ఎల్‌కెపి కార్యదర్శి



పద్మజ, పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శీలా జయరామప్ప, జెవివి నాయకురాలు డాక్టర్ ప్రసూన, ఎల్‌కెపి అధ్యక్షులు ప్రభాకర్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు సేకన్న, రచయిత నబీరసూల్ తదితరులు హాజరై వేడుకను ప్రారంభించారు. అంతుకు మునుపు బాలోత్సవ కమిటీ ఛైర్మన్ షమీమ్ షఫీఉల్లా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు అనంత బాలోత్సవాలు చక్కటి వేదికగా నిలుస్తాయన్నారు. చదువుతో పాటు ఆటపాటల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. పిల్లలు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి, రవికాంత్ రమణ, అనంత బాలోత్సవ కమిటీ సభ్యులు లింగమయ్య, గోవిందరాజులు, కోటేశ్వరప్ప, నాగేంద్ర, రామాంజినమ్మ, రాజేశ్వరి, శ్యామల, అరుణమ్మ, పాల్గొన్నారు.

## మహిళా పారిశ్రామి కవేత్తలకు ప్రోత్సాహం : ప్రాజెక్ట్ డైరెక్టర్



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఐఎఫ్ సిఓ ఆధ్వర్యంలో మైక్రో లెండింగ్‌లో భాగంగా నల్లమాడ మండలం లోని కూటలపల్లి రెడ్డి పల్లి, వంకరకుంట, సానే వారిపల్లి, రెడ్డి కుంట తాండ గ్రామాల్లో నిత్యావసర సరుకులు పంపిణీనీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఐ. ఎఫ్. సిఓ సంస్థ రాష్ట్రము లో రైతులు, మహిళ ల అర్థిక అభివృద్ధి కి ఎన్నో సహాయ కార్య క్రమాలు చేపడుతు న్నదన్నారు. వాటిని ఉపయోగించుకొని రైతులు, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. మహిళలు స్వయం అభివృద్ధి చెందడానికి, వారికి ఆర్థికంగా సహకరిస్తూ జీవనోపాధికి, వివిధ రకాల వస్తు ఉత్పత్తి శిక్షణ, పరిశ్రమ స్థాపన కు సహకారం అంది స్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ జిల్లా మేనేజర్ వల్లూరి స్వామి, అడ్మిన్ మేనేజర్ శ్యాం,రీజనల్ మేనేజర్ హుస్సేన్ వలి, డిపిఆర్ఓ లు సుంకన్న, జయన్న , డివిజనల్ మేనేజర్ మహమ్మద్ రఫీ, వెర్ హౌస్ డైరెక్టర్ సంధ్య రాణి డీలర్లు అశోక్ రెడ్డి,శారదా, మండల ఎగ్జిక్యూటివ్స్ పీరు నాయక్, మంజు బాయ్, సరళ, రాజే శ్వరి, గాయత్రి, నరసింహ, అనిత, అమర్ పాల్గొన్నారు

# పేదల కోసమే జగన్ ప్రభుత్వం - కేతిరెడ్డి పెద్దారెడ్డి

**- జగనన్న కాలనీలో ఇళ్ల పట్టాలు పంపిణీ**

యాడికి, మేజర్ న్యూస్ : పేదల కోసమే జగనన్న ప్రభుత్వం, అలాంటి వారి కోసం మనం ఎంత చేసినా తక్కువే అందుకే ఇళ్లపట్టాలిచ్చి, మీరు ఓటు వేసినందుకు మీ రుణం తీర్చుకుంటున్నారు అలాంటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించండి అంటూ తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాయల్ చెరువు గ్రామంలో 118 లకు సోమవారం వేములపాడు జాతీయ రహదారి పక్కన ఉన్న మోడల్ స్కూల్ వద్ద ఒక సమావేశం ఏర్పాటు చేసి జగనన్న కాలనీకి సంబంధించి 118 ఇండ్లు పట్టాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ వాలంటీర్ల ద్వారా సేవలందిస్తూ ప్రతి పథకం ప్రజలకు చేరవేస్తున్న గర్వించదగ్గ ప్రభుత్వం వైఎస్ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అన్నారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి ఎక్కడున్నా ఆయన పెట్టిన ప్రవేశపెట్టిన పథకాలు వాలంటరీ ద్వారా ఇంటింటికి చేరుతున్నాయి అన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రుణం తీర్చుకోవాలి ఎందుకంటే ఒంటరిగా ఎన్నికల బరిలో దిగుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పై గెలవలేక పలు పార్టీలు కలుపుకొని



మూకుమ్మడిగా జగన్మోహన్ రెడ్డి పై కక్ష సాధింపు చేస్తున్నారని ఆయన అన్నారు. ఎన్ని పార్టీలు ఎన్ని కుతంత్రాలు చేసిన గెలిచేది జగన్ మోహన్ రెడ్డి అందుకు సాక్ష్యం నవరత్నాలు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, బ్రహ్మానంద రెడ్డి, రాయచూరు సర్పంచ్ అరుణ, నాగేష్, పందు శ్రీరాములు, పంచకట్టు, వెంకటరామిరెడ్డి, కొట్టి వెంకటరామిరెడ్డి, నాగరాజు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరుయాత్ర జిల్లా కో కన్వీనర్ గా కె.వి చలపతి నియామకం

హిందూపురం మేజర్ న్యూస్: విజయవాడ లో ని బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సోమవా రం నాడు నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షు లు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు ప్రజా పోరు యాత్ర శ్రీ సత్యసాయి జిల్లా కో కన్వీనర్ గా కె.వి చలపతి



ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నిరంతరం పార్టీలో ఉండి పార్టీకి సేవ చేసే సామాన్య కార్యకర్తలను కూడా గుర్తించి వారికి తగిన బాధ్యతలను ఇవ్వడం చాలా గర్వకారణమని, తనకు ఇలాంటి గురుదర బాధ్యతలను అప్పగించినందుకు అధిష్టానం సూచనల మేరకు పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అదేవిధంగా పార్టీకి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరిని, రాష్ట్ర ఉపాధ్యక్షులు , రాష్ట్ర ప్రజా పోరు కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి ని, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మధుకర్ జి ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించుకొని ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా పోరు జిల్లా కన్వీనర్ ఉత్తమ్ రెడ్డి, ప్రజా పోరు జిల్లా కో కన్వీనర్ సుమతి సురాని బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## తూతూమంత్రంగా మున్సిపల్ సమావేశం

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపల్ సర్వసభ్య సమావేశం కోరం లేకనే నిర్వహించారు. సోమవారం చైర్మన్ తుంగ ఓబుళపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 20 మంది కౌన్సిలర్ లు గాను 9 మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారు. అయినప్పటికీ కోరం లేకనే సమావేశం తూ తూ మంత్రంగా నిర్వహించారు. అత్యవసరంగా మధ్యాహ్నం 3 గంటలకు ప్రకటించిన ఈ సమావేశం 4 గంటలైనా మెజార్టీ సభ్యులు హాజరు కాలేదు. దీంతో ఉన్నవారితోనే సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో సిసి రోడ్లు నిర్మాణానికి 18 లక్షలు మంజూరు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. అలాగే తాగునీటి సమస్య పరిష్కారానికి 5 లక్షలు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, సాయి గీత మాట్లాడుతూ ముఖ్యంగా త్రాగునీరు, రహదారులు, పారిశుధ్య పై దృష్టి పెట్టాలని కోరారు. మోటార్లు చెడిపోవడంతో పలు వార్డులలో నీటి సమస్య ఏర్పడిందన్నారు. వెంటనే మోటర్లు మరమ్మత్తులు చేయించి నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. అనంతరం సమావేశం ముగిసిందని చైర్మన్ ప్రకటించారు. కమిషనర్ అంజయ్య మాట్లాడుతూ సభ్యులు లేవనెత్తిన అంశాలపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది నరసింహులు, సానిటరీ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.



# అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలి : కలెక్టర్

**- వీరాపురంలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ గౌతమి**

రాయదుర్గం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కలెక్టర్ గౌతమి సోమవారం పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేపట్టారు. అనంతరం అన్ని పోలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎం గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం గుమ్మగట్ట మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, 75 వీరాపురంలోని ఎంపీ యూపీ స్కూల్ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తనిఖీ చేశారు. మండలంలోని 75 వీరాపురంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు నంబర్లు వేయించాలని, అన్ని వసతులు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో పెండింగ్ ఉన్న క్లైమ్లను వెంటనే పరిష్కరించాలని వీఆర్వో మాంతేష్ ను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుమ్మగట్ట మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని,



మూడు పాఠశాలల్లో పెండింగ్ ఉన్న పనులను వారం రోజుల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాణిసుస్మిత, డిఎస్పీ శ్రీనివాసులు, రూరల్ సిఐ ప్రసాద్ బాబు తహసీల్దార్ వెంకటేష్, ఎంపీడీవో గౌరీదేవి, పాఠశాల హెచ్ఎం రమ్యకుమారి, అధికారులు, బిఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ కూల్చి... సెంటు స్థలంలో గుడి ఎలా నిర్మిస్తారు..?

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆత్మకూరు మండలం వడ్డిపల్లి గ్రామంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజలకు రక్షిత తాగునీటి కోసం వాటర్ ప్లాంట్ నిర్మిస్తే, ప్రస్తుత వైసిపి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆ వాటర్ ప్లాంట్ ను కూల్చి అక్కడ గుడి నిర్మించాలని ప్రయత్నం చేస్తూ భూమి పూజ చేశారని, సెంటు స్థలంలో గుడి నిర్మాణం ఎలా చేస్తారో సమాధానం చెప్పాలని టిడిపి ఆత్మకూరు మండలం కన్వీనర్ బోయ గంటి శ్రీనివాసులు ప్రశ్నించారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రకాష్ రెడ్డికి చేతనైతే గ్రామంలోని 10 సెంట్ల స్థలం కొని గుడి కట్టించాలని, ప్రజలకు తాగునీరు అందించే వాటర్ ప్లాంట్ ను ధ్వంసం చేయడం దారుణమన్నారు. ఆత్మకూరు మండలంలో రిజర్వాయర్లు, రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పి మోసం చేశారని, వచ్చే ఎన్నికల్లో మండల ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, అక్కులన్న, పాల్గొన్నారు.

ఆంధ్ర, కర్నాటక, మహారాష్ట్రాలలోని పెట్రోల్ బంకుల్లో

# రాబరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర "పార్థి గ్యాంగ్" పట్టివేత



- పార్థి గ్యాంగ్ సభ్యులు ఐదుగురు... రిసీవర్లు ముగ్గురు కలిపి మొత్తం 8 మంది అరెస్టు - రూ. 3.50 లక్షల నగదు, రెండు 12 చక్రాల లారీలు, 2 చేతి పంపులు,100 మీటర్ల పైపు, ఖాళీ 50 డీజిల్ క్యాన్లు స్వాధీనం
- ఆంధ్ర, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలలో పలు రాబరీలు... కేసులు - పెట్రోలు బంకులతో పాటు టైర్ల స్టాక్ గోడౌన్లలో కూడా దొంగతనాలు
- శివారు ప్రాంతాల్లోని పెట్రోలు బంకులే టార్గెట్ ...సిబ్బంది గాఢ నిద్రలో ఉన్నప్పుడు అర్ధరాత్రి దాటాక పెట్రోలు దొంగతనాలు - సిబ్బంది మేల్కొని ఉంటే చంపుతామని మారణాయుధాలతో బెదిరించి రాబరీలు
- రెండు లారీలు అద్దెకు తీసుకొచ్చి రాబరీలు, దొంగతనాలకు పాల్పడుతున్న వైనం - పార్థి గ్యాంగు ముఠాకు సంబంధించిన వివరాలు ఈరోజు మీడియాకు వెల్లడించిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :

**అరెస్టయిన పార్థి గ్యాంగ్ సభ్యుల వివరాలు** : శివ అప్ప పవర్, బాలాజీ దత్తాత్రి నాయక్, బాబా నందు షిండే, మాదేవ్ సురేష్ పవర్, అశోక్ ధర్మజాదేవ్ వీరు ప్రధాన నిందితులు కాగా, వీరికి రిసీవర్లుగా జిల్లాలోని యాడికి మండలం వేములపాడు గ్రామానికి చెందిన గడ్డం గంగేశ్వర, గడ్డం నాగేష్, కడవకల్లు జగదీష్లు వ్యవహరించారు.

నేపథ్యం : ఈ ముఠాలోని సభ్యులందరు ఒకే ప్రాంతానికి చెందిన వారు. వీళ్లలో అధికంగా సమీప బంధువులే. కూలీ పనులు, డ్రైవర్ వృత్తి వల్ల వచ్చే సంపాదనతో తృప్తి పడకుండా సులువుగా డబ్బు సంపాదించాలనే దురాశతో నేరాలకు ఒడిగట్టారు. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లోని పెట్రోలు బంకులు, టైర్ల స్టాక్ గోడౌన్లను టార్గెట్ చేస్తారు. నెల లేదా 20 రోజులకని బాడుగకు మాట్లాడుకుని 12 వీలర్ల లారీలను రెండింటిని ఉస్మానాబాద్ ప్రాంతంలో అద్దెకు తీసుకుని రాబరీలు, దొంగతనాలు చేసేందుకు మహారాష్ట్రతో పాటు కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వస్తారు. ఈ లారీలతో పాటు డీజిల్ తోడేందుకు 2 చేతి పంపులు, డీజిల్ క్యాన్లు, వందల మీటర్లు గల పైపు కట్టలు వెంట తీసుకొస్తారు.



**శివారు ప్రాంతాలలోని పెట్రోలు బంకులే టార్గెట్ ...**

ఈ ముఠా సభ్యులు వ్యూహాత్మకంగా పథకం ప్రకారం రాబరీలు, దొంగతనాలకు పాల్పడ్డారు. పట్టణాలు లేదా గ్రామీణ ప్రాంతాల శివారు ప్రాంతాలలో ఉన్న పెట్రోల్ బంకులను టార్గెట్ చేసుకుంటారు. వంద లేదా రెండు వందల మీటర్ల దూరంలో లారీలను ఉంచడం... ముఠా సభ్యులు అర్ధరాత్రి 12:30 గంటలు- 2 గంటల మధ్యలో పెట్రోలు బంకు వద్దకు చేరుకుంటారు. ఆ సిబ్బంది గాఢ నిద్రలో ఉంటే డీజిల్ దొంగతనాలకు ఒడిగడతారు. పెంట్రోలు బంకులో నేల కింద అమర్చిన డీజిల్ ట్యాంక్ లాక్ పగులగొట్టడం... వెంట తెచ్చుకున్న పైపును ఆ ట్యాంకులో వదలి చేతి పంపుల ద్వారా డీజిల్ లాగేసి క్యాన్లు నింపుకుంటారు. ఇలా... ఒక్కో బంకులో 2 వేల లుటర్ల వరకు సులువుగా తోడేసుకుని పరారవుతారు. దొంగలించిన డీజిల్ ను తక్కువ ధరలకు హైవేల సమీపంలో లూజ్ విక్రయాలు సాగిస్తున్న వారికి మరియు సుదూర ప్రాంతాలకు వెళ్లే ఇతర రాష్ట్రాల లారీ డ్రైవర్లకు విక్రయిస్తారు. దొంగ డీజిల్ కొన్న యాడికి ప్రాంతానికి చెందిన రిసీవర్లను పోలీసులు పట్టుకున్నారు.

పెట్రోలు బంకు సిబ్బంది నిద్రలో కాకుండా మేల్కొని ఉంటే చంపుతామని బెదిరించి వారి వద్దనున్న నగదును ఎత్తుకెళ్లారు. అంతేకాకుండా మహారాష్ట్ర, తదితర ప్రాంతాలలోని పట్టణ శివార్లలో ఉన్న టైర్ల గోడౌన్లలో దొంగతనాలకు పాల్పడ్డారు. ఒక లారీలో దొంగలించిన డీజిల్ ను క్యాన్లలో నింపి ఉంచడానికి... ఇంకొకటి టైర్ల గోడౌన్లలో దొంగలించిన వస్తువులు తరలించేందుకు ఉపయోగించారు.